ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

శుక్రవారం 02 -05- 2025 సంపుటి: 27 సంచిక: 38 | Friday 02 -05- 2025 Vol.No 27 Issue No .38 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.4.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA www.visionandhra.in

## కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

- మా అనుభవాన్ని ఉపయోగించుకోండి
- మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సిఎం రేవంత్ సూచనలు



హైదరాబాద్,మే1 : కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు.

మిగతా2లో..

## సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి



మిగతా2లో..

## కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం


- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు



మిగతా2లో..

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

- వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ
- హాజరైన చిత్రరంగ ప్రముఖులు




ముంబయి,మే1 : భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ - వేవ్స్ జరగనుండగా, ముంబై

మిగతా2లో..

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే1 : బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్

మిగతా2లో..

## నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

- 58 వేల కోట్ల విలువైన పనులకు మోడీ శంఖుస్థాపన
- భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం
- మధ్యాహ్నం 12కల్లా సభాప్రాంగణానికి బస్సుల రాక
- సభికులకు బస్సుల్లోనే మంచినీరు, ఆహారం అందచేత
- మరోమారు అధికారులతో సమీక్షించిన మంత్రుల బృందం

అమరావతి,మే1 : ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ

మిగతా2లో..



## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

- కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక



న్యూఢిల్లీ,మే1 : ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి

మిగతా2లో..

## భూభారతిపై విస్తృత అవగాహన

- పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి



హైదరాబాద్,మే1 : భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ

మిగతా2లో..

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

- మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి
- యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి
- 175 నియోజకవర్గాల్లో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు
- నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం

నెల్లూరు,మే1 : రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు- చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు.

మిగతా2లో..



## కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

- ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి
- యువత వ్యవసాయరంగంలో రాణించాలి
- ఉపాధి హామీ పతకం మనకు గొప్పవరం
- ఉపాధిశ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్






అమరావతి,మే1 : ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల

మిగతా2లో..

# కులగణనలో తెలంగాణ రోల్ మాడల్

జనగణనతో పాటు- కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు. కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ- ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు.

రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యూమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

# ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# కటిఆర్‌కు లండన్ ఆహ్వానం

హైదరాబాద్,మే1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు.

కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టా-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

# ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

# భూభారతిపై విస్తృత అవగాహన

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

# రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు-ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగిల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం. పారిశ్రామిక రంగంలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమల్లో ఉత్పత్తుల మార్కెటింగ్ కు కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలను ఎవరూ బెదిరించకుండా చూసుకోవాలి. ఒక్కో పార్కుకు రూ.10-15 కోట్ల మేర నిధులు ఇస్తాం. వీటితో పాటు- ఐదు నుంచి పది ఎకరాలలో నానో పార్కులను కూడా ఏర్పాటు చేస్తాం. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా మారవచ్చు, అదే మా లక్ష్యం అని సీఎం అన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలి. మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. రాష్ట్ర రాజధాని ఏదంటే ప్రజలు మా అమరావతి అనే చెప్పుకోవాలి. రామయ్య పట్నం పోర్ట్ వద్ద పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దగదర్తిలో విమానాశ్రయ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుస్తాం. ఇలా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే నా ఆలోచన. ఆత్మకూరు నియోజకవర్గామికి సోమశిల నీటిని ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేసింది. అందువల్లే నెల్లూరులో పది స్థానాల్లోనూ టీడీపీని గెలిపించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆత్మకూరులో పెడతాం. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి, పేదల జీవితాల్లో మార్పు రావాలి. పెన్షన్లను కూడా పెంచాం, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను కూడా పెంచిన పార్టీ టీడీపీనే. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వనన్ని పింఛన్లను మన రాష్ట్రం ఇస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. ఇకపోతే ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా..నా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరు చెప్పుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. అలాగే వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్ఎఫ్‌సీలు,25 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దగదర్తిలో త్వరలోనే ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు,రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు వస్తాయన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

హైదరాబాద్,మే1 : ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్టూరమైన ఉన్నది ఉన్నట్లు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యంగ బద్ధంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చెయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

# నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

కార్యక్రమం గురువారం జరగనుంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా ఇది ప్రాంభం కానుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోదీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశర చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రధానంగా ట్రాఫిక్ రోడ్లు, వర్షం వస్తే వచ్చే ఇబ్బందులపై దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు ఇచ్చారు. అమరావతి పునఃనిర్మాణ పనులు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు. సభకు 6600 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బస్సులో 120 ఆహార పొట్లాలు,100 అరటి పండ్లు, 120 నీటి సీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది. సభకు ఎలాంటి వాటర్ బాటిళ్లు తీసుకు రాకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కిచిడి, చట్నీతో పాటు- ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గ మధ్యలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు. మెడికల్ క్యాంప్ల ఏర్పాటు కూడా జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

# కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు-గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు- ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు-న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు-లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వర, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మనిషికి విల్ పవర్ ఉండాలి. దారిద్యం÷-ర పేరుతో ఎప్పుడూ పనులు ఆగకూడదు. పనిచేసే వాళ్లు ముందు ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. నేను అయినా పని చేయడంలో ఎప్పుడూ ముందుంటా. పనిచేసే వారికి ముందు గౌరవం ఇవ్వాలి. మనకి కొన్ని జిల్లాల్లో చాలా దుర్భిక్షం ఉంది. రక్షిత నీరు ఇప్పుడు చాలా ప్రాధాన్యంగా మారింది. జలజీవన్ మిషన్ కింద రూ. 29 వేలకోట్లకు అనుమతి ఇచ్చారు. 2028 వరకు ఈ పనులు పూర్తి చేస్తాం. ఇంకా రూ.57 వేలకోట్లు- మనకి అవసరం ఉంటు-ంది. కేంద్రం నిధులు లేకపోతే మన రాష్ట్రం నడపలేమా. నిన్న సమీక్షలో ఈ అంశాలపై ఉన్నత స్థాయిలో చర్చించాం. డిప్యూటీ-సీఎం , ఇతర అధికారులు మానిటరింగ్ చేసేలా వార్ రూమ్ పెట్టాలని చెప్పాం. ఏపీలో పడే వర్షం వల్ల వచ్చే నీరు ఎలా సద్వినియోగం చేయాలనే దానిపై ఆలోచనలు చేయాలి. ఎన్నికల్లో గెలవడం కోసం వార్ రూమ్‌లు పెడుతున్నాం. కానీ మాకు ఓట్లకన్నా.. ప్రజల కష్టం తీర్చడమే ముఖ్యం. మంచి నీటి సమస్య తీర్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఫిల్టర్ బెడ్స్ చాలా దారుణంగా ఉన్నాయంటే... అది బాధ్యత రాహిత్యం 13,326 పంచాయతీల్లో వీటిపై దృష్టి పెట్టాలని చెప్పాం. ఆర్వో ఎ÷-లాంట్‌తో నీటి వ్యాపారం చేస్తున్నారు. అందులో ప్రమాణాలు ఎవరూ పాటించడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి... మంచి నీరు అందించేలా చూడాలి. వాటర్ వార్ రూమ్స్‌ను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు- చేయాలి. నీటి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రచారం చేయాలి. నీటి విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.. నీటిని వృథా చేయకండని పవన్ కల్యాణ్ సూచించారు.

## సంపాదకీయం

# కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన-కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి ఆర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్దంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తెలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉం టుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్ణయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ సుప్రీం తీర్పును అమలు చేయాలి**

**మేడే సందర్బంగా యం సి పి ఐ( యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్**

**అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఎ ఐ సి టి యు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్**




శేరిలింగంపల్లి మే 1 (విజన్ ఆంధ్ర): మేడే సందర్భంగామియాపూర్ ప్రాంతంలో ఎం ఎ నగర్, స్టాలిన్ నగర్, నడిగడ్డ తాండ, ఓంకార్ నగర్, పిఎన్ నగర్ టిఎన్ నగర్ మియాపూర్ విలేజ్, కాలనీలో పార్టీ జెండా లను యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన పార్టీ జెండా లను ఆవిష్కరించడం జరిగింది.తరువాత మియాపూర్ చౌరస్తా నుండి ఆల్విన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం యం సి పి ఐ (యు), గ్రేటర్ కార్యదర్శి వైదమ్ శెట్టి రమేష్,అఖిల భారత కార్మికుల సంఘాల కేంద్రం( ఎ ఐ సి టి యు)రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ ? నేడు కూడా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు,ఉద్యోగ వర్గాలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను, చట్టాలను కాలరాసేందుకు అవసరమైన విధానాలను పాటిస్తూ కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత పని గంటల సమయాలను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అనేక పెట్టుబడిదారీ దేశాలలోని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పేద మధ్యతరగతి వర్గాలు నిరసన ప్రదర్శనలు చెబుతున్నారు. కాబట్టి మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వలని డిమాండ్ చేశారు. రాష్టంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగం భద్రత లేదని వారందరికీ ఉద్యోగం భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. – దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించ డానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

లి కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో, 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలుచేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. ట్రేడ్ యూనియన్ హక్కులైన సమ్మె, వేతనాల గురించి బేరసారాలు లేకుండా చేయడం, అధిక పని గంటలు, నియమిత కాల పరిమితి గల ఎంప్లాయిమెంట్ ఉండే విధంగా నిబంధనలు, పరిశ్రమల మూసివేత, కార్మికుల తొలగింపునకు సులభతర అవకాశాలను కోడ్స్ పొందుపర్చారనీ అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. మేడే స్ఫూర్తిగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

మేడే కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, కుంభం సుకన్య, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి,ఎ ఐ టి యు గ్రేటర్ నాయకులు కర్ర దానయ్య, జి శివాని, పార్టీ డివిజన్ నాయకులు, డి మధుసూదన్, ఎండి సుల్తానా బేగం, జి లలిత, డి నరసింహ, రజియా బేగం, రాములు, కే రాజు, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, ఇసాక్, శ్రీనివాస్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు



# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా



హనుమకొండ, జిల్లా ప్రతినిధి మే 1( విజన్ ఆంధ్ర ) వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ల సమక్షంలో రెవెన్యూ, కుడా, ఆర్ అండ్ బీ, స్కిల్ డెవలప్మెంట్, ఇతర శాఖల అధికారులతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజక వర్గం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇంటేగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు, కాజీపేట బస్టాండ్, కాజీపేట దర్గా ఆర్వోబీ, తదితర అభివృద్ధి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థల భవనాలకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఆ భూముల సర్వే రిపోర్ట్ ను అధికారులు అందజేయాలన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ బావు సింగ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహములపై అవగాహన



కిర్లంపూడి మే 01: బాల్యవివాహముల పై అవగాహన సదస్సు మండలంలోని వీరవరం గ్రామంలో సూపర్వైజరు పి. బుసమ్మా అధ్యక్షత న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఐసిడిస్ సిడిపిఒ ఎం. పూర్ణిమ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం పెళ్ళిళ్ళ సిజను జరుగుతుంది కనుక. ఈ సమయంలో చదువు మనివేసిన 18 సం లోపు బాలికలకు పెళ్లి చేస్తారు కనుక అందరూ ఎక్కడైనా పెళ్లి జరిగితే. ఆమె వయస్సు 18 సం. లు దాటిందో లేదో గ్రామంలో ఉన్న మీకు తెలుస్తుంది అలాంటి సమాచారం మాకు ఇవ్వడం లేదా 1098 కి కాల్ చేసి చెప్పడం ద్వారా బాలిక బాల్య వివాహం జరగకుండా చూసి వారికి వారు ఏ తరగతి చదివారో అప్పటి నుండి వారి చదువు కొనసాగుటకు మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యా శాఖ సహకారం తో ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి లేదా ఇంటర్ చదివించి. వృత్తి విద్యా కోర్స్ నేర్పించి వారి కాళ్ళ మీద వారు నిలబడే టట్లు సహకారాన్ని ఇస్తామని అన్నారు. బాల్య వివాహోహం అనేది ఒక శారీరక, మానసిక ,సామాజిక బానిసత్వానికి రూపకం. దీన్ని నిర్మూలనకు ప్రభుత్వ చట్టాలు మాత్రమే కాక సమాజం అంతటా చైతన్యం అవసరం. విద్య, అవగాహన. సానుకూల దృక్పథం ద్వారా మాత్రమే ప్రతి బాలుడు, బాలిక చదువుతో, స్వేచ్ఛ తో గౌరవంగా ఎదగాలి. అదే నిజమైన పురోగతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, కిశోరి బాలికలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# శ్రమ జీవులందరికీ మేడే శుభాకాంక్షలు





శేరిలింగంపల్లి (మే 1) హైదరాబాద్ పల్స్ : అవిరళ కృషి, పట్టుదల, సమాజానికి వెన్నెముకలా నిలుస్తున్నాయి. మీ శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను కంటెస్టెంట్ ఎమ్మెల్యే, కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్. ఈరోజు గచ్చిబౌలి డివిజన్ లో ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా సానిటేషన్ SRP నరసింహ ఆహ్వాన మేరకు కార్మికుల ఐక్యతను చాటుతూ జెండా ఆవిష్కరించి GHMC పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన జరిగింది. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు ప్రత్యేకమైన రోజు, కార్మికుల హక్కుల కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం మెరుగైన పని పరిస్థితులను అనుభవిస్తున్నాం. ఆ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, అందరికీ సమానమైన అవకాశాలు, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని వాతావరణం ఉండేలా ప్రభుత్వాలు, అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరి శ్రమ విలువైనది. చిన్నదైనా, పెద్దదైనా, ఏ పని చేసినా సమాజ అభివృద్ధికి తోడ్పడుతుంది. మీ మీరు చేసే పని మనసు పూర్తిగా గౌరవిస్తూ మీ హక్కుల కోసం, మీ కష్టసుఖాల కోసం కొట్లాడడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాట ఇస్తూ, ఈ మేడే రోజు మీ యొక్క జీవితాలలో కొత్త ఉత్సాహాన్ని, ప్రేరణను నింపాలని మీ శ్రమకు తగ్గ ఫలితం పొందాలని ఆశిస్తూ మరో సారి కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, నరసింహ, కిరణ్, అనిల్, రాజేష్ యాదవ్, శ్యామ్ రాజ్, శివ, నిర్మల , తిమ్మక్క మొదలగు వారు పాల్గొన్నారు

# వికశించిన విద్యా కుసుమం

**తల్లిదండ్రుల గౌరవాన్ని పెంచిన సంతానం మిన్న**

**తల్లిదండ్రుల క్రమశిక్షణ సంతానానికి తోడునీడగా నిలుస్తుంది**

**తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చే పిల్లల కన్నా మరేది గొప్పకాదు**

**విద్యార్జనలో అత్యుత్తమంగా రాణించి కుటుంబ ఆత్మగౌరవాన్ని పెంచిన శ్రీసాయికీర్తన**

**ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ ప్రదర్శన 466/470.**

**జూలకంటి సవిత జూలకంటి వైద్యనాథ్ దంపతుల సుపుత్రిక జూలకంటి శ్రీ సాయికీర్తన**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : తల్లిదండ్రులకు సంతానం కలిగిన దానికంటే నలుగురి మెప్పు పొందడం కంటే మించిన ఆనందం మరొకటి లభించదు. తల్లిదండ్రుల, కుటుంబ ఆత్మ గౌరవాన్ని పెంచే సంతానం వారికి కలగడం వారి పూర్వజన్మ సుకృతం. అందరూ కలలు కంటారు కానీ వాటిని సఫలం చేసుకోవడంలో విఫలమవుతారు. గురువారం చిరంజీవి శ్రీసాయి కీర్తన విద్యాభ్యాసం వివరాలను విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో తెలిపారు. తల్లిదండ్రుల కష్టనష్టాలను అతి సమీపము నుండి గమనించి తాను మా తల్లిదండ్రుల ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి రాణించాలని సంకల్పం తీసుకుంది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనడంలో ఎంతటి వాస్తవమో అదే విధంగా జూలకంటి శ్రీ సాయి కీర్తన చదువులో రాణిస్తుండడం జూలకంటి సవిత జూలకంటి వైద్యనాథ్ దంపతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విద్యార్జనలో శ్రీ సాయికీర్తన చురుకుదనాన్ని పసిగట్టినహో తల్లిదండ్రులు క్రమశిక్షణతో సాన పెట్టారు. ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీ సాయి కీర్తన 470 మార్కులకు గాను 466 మార్కులు తెచ్చుకుని తన ప్రతిభను చాటింది. విద్యార్జనలో అత్యుత్తమ ప్రదర్శన చేసి తల్లిదండ్రులు, కుటుంబం కళాశాల గౌరవాన్ని పెంచింది. తన తోటి విద్యార్థులకు రోల్ మోడల్ గా నిలవడం అభినందనీయం అని పలువురు ప్రశంసించారు.

# నీట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : నీట్ పరీక్షలు ఎలాంటి సంఘటనలకు తావునీయకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో నీట్-2025 పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నీట్ పరీక్ష నిర్వహణకు 05 కేంద్రాలను గుర్తించడం జరిగిందని, 1193 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు తో పాటు 144 సెక్షన్ విధించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పిస్తే ఎలాంటి వస్తువులు కూడా తీసుకురాకూడదని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని త్రాగునీరు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ సిబ్బందిని నియమించి అక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు నీట్ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి కే. సాయి లత సిటి కోఆర్డినేటర్, కే. కుమార స్వామిని డిప్యూటీ సిటి కోఆర్డినేటర్ గా నియామకం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఏదేని సమాచార నిమిత్తం కంట్రోల్ రూం నెంబర్.08416-235291 ఫోన్ ద్వారా శని, ఆదివారం రోజుల్లో ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల లోపు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ ట్రేని కలెక్టర్ హర్ష చౌదరి, డిఇఓ రేణుకాదేవి, ఆర్డిఓ వాసు చంద్ర, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిఐ భీమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం కులగణన నిర్వహణ నిర్ణయం

## – జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 (విజన్ఆంధ్ర) : సామాజిక న్యాయం కోసం కుల ఆధారిత సేకరణ విషయం గురించి మాట్లాడుతూ మొదటగా నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్వహణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కులగణన సామాజిక న్యాయం, రిజర్వేషన్ విధానాల సమర్థత, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. కులగణన యొక్క ప్రాముఖ్యత గురించి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "మోడీ ప్రభుత్వం కులగణనను రాబోయే జనాభా గణనలో చేర్చాలని నిర్ణయించడం ఒక చారిత్రక నిర్ణయం. ఈ చర్య ద్వారా వెనుకబడిన కులాలు (OBCs), షెడ్యూల్డ్ కులాలు (SCs), షెడ్యూల్డ్ తెగల (STs) యొక్క ఖచ్చితమైన జనాభా డేటా సేకరించబడుతుంది. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యంలో న్యాయమైన వాటాను నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది. ఈ నిర్ణయం సామాజిక న్యాయం కోసం బీజేపీ యొక్క నిబద్ధతను చాటిచెబుతుంది. వికారాబాద్ జిల్లాలో గణనీయమైన సంఖ్యలో SC (19.39%), ST (10.21%), OBC% జనాభా ఉన్నారని గుర్తు చేశారు. (2011 జనాభా గణన డేటా ఆధారంగా). ఈ జిల్లాలో విద్య, ఆరోగ్యం, ఉపాధి, భూ సంబంధిత సమస్యలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. "కులగణన ద్వారా వికారాబాద్ జిల్లాలోని వెనుకబడిన వర్గాల నిర్దిష్ట అవసరాలను అర్థం చేసుకొని, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చు. మోడీ ప్రభుత్వం ఈ దిశగా తీసుకున్న నిర్ణయం వికారాబాద్ జిల్లా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది," అని ఆయన వివరించారు. మోడీ ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ "కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏప్రిల్ 30, 2025న కులగణనను పారదర్శకంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయం సమాజంలోని సామాజిక, ఆర్థిక నిర్మాణాన్ని బలోపేతం చేస్తుంది. గతంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టినట్లే, ఈ చర్య కూడా మోడీ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల పట్ల నిబద్ధతను చూపిస్తుంది," అని ఆయన అన్నారు. విపక్షాలపై విమర్శలు: Dr. రాజశేఖర్ రెడ్డి విపక్ష పార్టీలు కులగణనను రాజకీయ సాధనంగా ఉపయోగిస్తున్నాయని విమర్శించారు. "కాంగ్రెస్ ఇతర విపక్ష పార్టీలు కులగణనను సామాజిక న్యాయం కోసం కాకుండా, రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు జనాభా గణనలలో కుల డేటాను చేర్చలేదు. ఇప్పుడు వారు ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించడం సమాజంలో విభేదాలను సృష్టించే ప్రయత్నం," అని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నవంబర్ 6 నుండి సామాజిక-ఆర్థిక-విద్యా-ఉపాధి-రాజకీయ-కుల సర్వే (SEEEPC) నిర్వహించింది, దీని ఫలితాలు 2025 ఫిబ్రవరి 4న తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టబడ్డాయి. ఈ సర్వే ప్రకారం వెనుకబడిన కులాలు (BCs) 56.33% ఉన్నాయని తెలిపారు. Dr. రాజశేఖర్ రెడ్డి ఈ సర్వేను ప్రస్తావిస్తూ, "తెలంగాణ సర్వే ఒక మంచి ప్రారంభం, కానీ అది తప్పుల తడకగా ఉందని విమర్శించారు. జాతీయ స్థాయిలో కులగణన మరింత సమగ్రమైన డేటాను అందిస్తుంది. మోడీ ప్రభుత్వం ఈ దిశగా తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని నిర్ధారిస్తుంది," అని అన్నారు. వికారాబాద్‌లో స్థానిక సమస్యలతో కులగణన అవసరం ఉంది అని తెలిపారు. వెనుకబడిన కులాల సంఘాలను, కులగణనకు మద్దతు ఇవ్వాలని కోరారు. "మోడీ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుంది. వికారాబాద్ జిల్లా ప్రజలు ఈ చర్యను స్వాగతించి, దాని విజయవంతమైన అమలుకు సహకరించాలి. కులగణన ద్వారా మన జిల్లా దేశం సామాజిక, ఆర్థికంగా బలోపేతం అవుతాయి," అని ఆయన పిలుపునిచ్చారు. ఓబీసీ ల ప్రయోజనాల కోసం నిరంతరంగా కృషిచేస్తున్న ఓబీసీ మార్చ జాతీయ అధ్యక్షుడు డా. కె లక్ష్మణ్ కు రాష్ట్ర అధ్యక్షులు , కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## 10వ తరగతి ఫలితాల్లో విజయడంకా మోగించిన శ్రీ విజయసాయి విద్యార్థులు....




బోధన్,మే01(విజన్ ఆంధ్ర): 10వ తరగతి ఫలితాల్లో బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి విజయ డంకా మోగించారు.విజయ సాయి ఉన్నత పాఠశాల కు చెందిన 33 మంది విద్యా ర్థులు అన్ని సబ్జెకుల్లో ఏ-1 గ్రేడ్ సాధించారు. పి.శ్రీనిధి,డి.ప్రతీక్ భగత్ అనే విద్యా ర్థులు మొత్తం 600 మార్కులకుగానూ 584 మార్కులు సాధించి ప్రతిభను చాటారు.ముగ్గురు విద్యార్థులు ఎన్.వైభవి,మిస్రా ఫాతిమా, కె.కౌశిక్,కళ్యాణ్ లు 583 మార్కులు సాధించారు. ఎం.సాయి ప్రసన్న,ఎం.ధరణేశ్వర్ అనే విద్యార్థు లు 582 మార్కులు,ఎన్.స్వీకృతి,బి.తేజశ్రీ 581 మార్కులు సాధించారు.వై. ఆకృతి,ఎం.ఆరాధ్యకు 580 మార్కులు వచ్చాయి.మొత్తం 414 మంది ఉత్తీర్ణులై నూరుశాతం ఉత్తీ ర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్ అభినందించారు.

## నిజామాబాద్ నగరంలో నుడా చైర్మన్ కేశ వేణు సుడిగాలి పర్యటన....

### ముంపువాడాలను సందర్శించి పరిశీలించిన నుడా చైర్మన్...



నిజామాబాద్, మే01:(విజన్ ఆంధ్ర): నిజాంబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశవేణు బుధవారం మునిసిపల్ కార్పొరేషన్ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ మురలి మనోహర్ రెడ్డి ఏఇ. వాజిద్ ఖాన్,రషీద్ ఖాన్, నిజామాబాద్ అర్బన్ అంతటా అనేక మురికివాడ ప్రాంతాలను తనిఖీ సమయంలో భారీ వర్షాలకు జలమయ్యే లోతట్టు ప్రాంతాలను గుర్తించినట్లు కేశ వేణు తెలిపారు. ఇకముందు ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మౌలిక వసతుల, సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి 100 కోట్లు ప్రతిపాదించబడ్డాయని,నుడాకు అవస రమైన నిధులను దయతో మంజూరు చేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,షబ్బీర్ అలీ,మహేష్ గౌడ్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లను నుడా చైర్మన్ కేశవేణు కోరారు. ఈ వర్షాకాలం సమయం లో వీలైనన్ని ఎక్కువ ప్రణాళికలను పూర్తి చేయా లని,మేము లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. తరువాతి రుతుపవనాల కాలం నాటికి మిగిలిన లేదా పెండింగ్ పనులు పూర్తిగా పూర్తయ్యేలా చూసుకోవాలి అని తెలిపారు. నిజామాబాద్ ప్రజల కు సురక్షితమైన,ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి తాము ఎలా వెళ్లాలన్న దానికి సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశవ వేణు తెలిపారు

## పెళ్లి వేడుకలు భగవద్గీత బహుమతులు ఆశ్చర్యపోయిన అతిథులు



సిద్దిపేట, జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మే 1: పెళ్లికి వెళ్తే ఆహ్వానాలు ఉంటాయి ...విందు భోజనాలు ఉంటాయి.. నమస్కారాలతో వీడ్కోలు లు ఉంటాయి. కానీ ఇక్కడ పెళ్లికి వచ్చిన బంధుమిత్రులను ప్రేమగా స్వాగతించి , విందు భోజనాలను అందించి , ఆశిస్సులు అందుకొని రిటర్న్ గిఫ్ట్ గా వారికి వధూవరులు , వారి తల్లిదండ్రులు భగవద్గీత పుస్తకాలను బహుకరించి తమ ఆధ్యాత్మిక ప్రేమను ప్రకటించుకున్నారు.

సిద్దిపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం వల్లబోజు లత బుచ్చిబాబు కూతురు చందన వివాహం హర్షవర్ధన్ తో జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన సుమారు 500 మంది బంధుమిత్రులకు భగవద్గీత పుస్తకాలను బహుకరించారు .శ్రీకృష్ణుని ఆశీస్సులు ఉండాలని అభిలాషించారు. ఈ ఆకస్మిక రిటర్న్ గిఫ్ట్ లతో పెళ్లికి వచ్చిన అతిథులు ఆశ్చర్యానికి , ఆనందానికి గురయ్యారు. చిరునవ్వులతో ధన్యవాదాలు ప్రకటించారు. హరే కృష్ణ ఇస్కాన్ సెంటర్ సారధులు రంగ తీర్థ దాస్ ప్రభు , చిప్ప మచ్చేందర్ , లక్ష్మణరావు, నారాయణ చారి తదితరులు ఈ విశేష కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

### ఎలాంటి ఇబ్బందులు కలిగిన 48 గంటల్లోపు ధాన్యం డబ్బులు పడేలా పర్యవేక్షణ చేయాలి

సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మే 1: వడ్ల ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు ,తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

# మే డే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సన్మానం

## మాజీ కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో



ఆర్మూర్ మే01:( విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ పట్టణములోని జిరాయత్ నగర్ లోగల హెచ్ కన్వెన్షన్ లో మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది సంగీతా ఖాందేష్ ఆధ్వర్యములో గత 15 సం,లుగా తమ ప్రాంతములో శానిటేషన్ విభాగములో చేసిన సేవలకు ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞతగా మున్సిపల్ కార్మికులకు మేడే సందర్భంగా శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగా గౌడ్, పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానం చేయడం గొప్ప విషయమని సంగీతా ఖాందేష్ ను అభినందించారు. కార్మికులతో పాటు కృషి చేస్తూ ఆర్మూర్ పట్టణాన్ని స్వచ్ఛ ఆర్మూర్ గా తీర్చి దిద్దడములో ప్రధాన పాత్ర పోషిస్తున్న సానిటరీ అధికారి గజానంద్ ను కూడా శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో సానిటరీ అధికారి గజానంద్, గుల్జార్ జవాన్ శంకర్, కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మక్కల సాయినాథ్, గోక శరత్ జంబి హనుమాన్ కమిటీ మాజీ చైర్మన్ చౌకె లింగం, జిరాయత్ నగర్ హనుమాన్ మందిర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అంబల్ల తిరుపతి, కార్యదర్శి నూకల శేఖర్, గౌరవ అధ్యక్షులు విట్టోబ శేఖర్, మాజీ అధ్యక్షులు మానకొండూరు భాస్కర్, కోశాధికారి కర్తన్ నవీన్, రమణ, రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి సరఫరాకు అంతరాయం కలిగించరాదు

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : గ్రామాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం త్రాగు నీరు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, రాజీవ్ యువ వికాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పింఛన్లు తదితర సమస్యలపై ఎంపీడీఓ, ఎంపీఓ, ఎపిఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి సరఫరాకు సంబంధించి బోర్లు, పైపు లైన్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా వచ్చిన జాబితాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అణుగుణంగా జాబితాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా బ్యాంకర్ల సమస్య తలెత్తినట్లయితే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), డీఆర్డిఓ దృష్టికీ తీసుకువచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఎంపిడీఓలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరమ్మత్తుల పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో నీటి సరఫరా, విద్యుత్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపొందించేందుకు ఉపాధి హామీ పథకం కింద చెక్ డ్యాములు, ఫామ్ పాండ్స్ , ఇంకుడు గుంతల నిర్మాణాలకు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టాలని అదేవిధంగా త్రాగునీరు, టాయిలెట్ల సదుపాయానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, ఇంచార్జ్ డిఎస్సీడీఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, పంచాయతీ రాజ్ ఇఇలు ఉమేష్ , సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ సి ఫలితాలలో ఇందూర్ హై స్కూల్ ప్రభంజనం....

**టి.సంజన 588 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యార్థినిగా నిలిచింది...**

**ఇందూర్ హై స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్....**

**ఎస్ఎస్ సిలో విజయం సాధించిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు కొడాలి కిషోర్....**




బోధన్,మే 1(విజన్ ఆంధ్ర): బుధవారం వెలువడిన ఎస్ఎస్ సి ఫలితాలలో బోధన్ లోని ఇందూర్ హై స్కూల్ విద్యార్థులు విజయడంకా మోగించారు.పాఠశాల విద్యార్థిని టి.సంజన 588 రాష్ట్ర స్థాయి ఉత్తమ మార్కుల ను సాధించడం జరిగింది.ఎం.ఐశ్వర్య 582 మా ర్కులు,జె.సంజన 572 మార్కులు,కీర్తన 567 మార్కులు సాధించారు.550 మార్కులకు పైగా 21 మంది విద్యార్థులు,500 మార్కులకు పైగా 120 మంది విద్యార్థులు మార్కులు సాధించడం జరిగింది.అదేవిధంగా సబ్జెక్టుల వారీగా చుస్తే తెలుగులో 51 మంది విద్యార్థులు 10 గ్రేడ్ పొంద గా,హిందీలో 100,ఇంగ్లీష్ లో 69,గణితంలో 53,సైన్స్ లో 55,సాంఘిక శాస్త్రంలో 75 మంది విద్యార్థులు ఎ 1.గ్రేడ్ పొందడం జరిగింది.ఈ సందర్భంగా ఇందూర్ హై స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని,టి.సంజన 588 అత్యుత్తమ మార్కులు సాధించడం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అంతేకాక అత్యధిక మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా పొందడం అభినందనీయమని వివరించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులందరికి మరియు వారి తల్లిదండ్రులకు పాఠశాల కరస్పానండెంట్ కొడాలి కిషోర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పది పరీక్ష ఫలితాల్లో మండల టాపర్ గా బోసి పాఠశాల విద్యార్థులు



తానూర్,ఎప్రిల్ 30: పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దుమ్ము రేపారు,నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జె.శశికాంత్(గ్రాం,పాంగ్రి) 544/600 సాధించగా,అదే పాఠశాలకు చెందిన బాయి గాయత్రి(గ్రాం.బోసి) 543/600 మార్కులు సాధించారు,ఉత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థి శశీకాంత్,గాయత్రి లను మండల విద్యాధికారి నరేందర్,బోసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు..

## దోమకొండ మండల పరిషత్ అటెండర్ షరీఫ్ కూతురు సుమియా పదవ తరగతిలో 600 మార్కులకు 566 మార్కులు సాధించినందుకు సన్మానించిన తిరుమల్ గౌడ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 1 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ అటెండర్ షరీఫ్ కూతురు సుమియా పదవ తరగతిలో 600 మార్కులు గాను 566 మార్కులు సాధించి మండలంలో టాపర్గా నిలిచింది. మండల టాపర్ ను గురువారం న దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ ఆమెకు మిఠాయి తినిపించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు. కాంగ్రెస్ నాయకుడు శమీ. పిన్నం రామచంద్ర%శీ%. సాదిక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తిరుమల గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధచూపి మరింత ఉన్నత స్థానాలకు వెళ్లాలని కోరారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు నిదర్శకులని, విద్య, తరగని ధనమని, తల్లిదండ్రుల, సూచనలతో, అధ్యాపకుల ప్రకారం ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన హన్మకొండ జిల్లా వైద్యాధికారి



తేదీ 1.5.2025 నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగినది .ఆసుపత్రి ఆవరణలో ఉన్నటువంటి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని సూచించడం జరిగినది.ఆస్పత్రిలో లేబరేటరీ, ఫార్మసీ, మరియు ప్రసూతి గదిని ,దీర్ఘకాలిక వ్యాధులు అయినా హైపర్ టెన్షన్, డయాబెటిస్ జబ్బులతో బాధపడుతున్నటువంటి వారు ఏ గ్రామాల్లో ఎంతమంది ఉన్నారు తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎల్కుర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శించడం జరిగినది ఓఆర్ఎస్ నిలువ, టి డి & ఎ ఆర్ వి వ్యాక్సిన్లు, ఎన్ సి డి మందుల నిలువ రిజిస్టర్లను పరిశీలించడం అయినది. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,ఆయుష్మాన్ ఆలయం మందిర్ ఉప కేంద్రాలను ఉదయం 9:30 ,మధ్యానం రెండున్నర తర్వాత ఆకస్మికంగా సందర్శించడం జరుగు తుందనీ తెలియజేయడం జరిగినది.వీరి వెంట డాక్టర్ శ్యాం ప్రసాద్, డాక్టర్ స్వాతి హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్రావు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# భృంగి విద్యార్థుల విజయదుందుభి

## - కార్యదర్శి ఎ.ప్రమీలచంద్రశేఖర్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : పదవతరగతి ఫలితాలలో భృంగి విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని భృంగి విద్యా సంస్థల కార్యదర్శి ఎ.ప్రమీల చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించిన మాజీ మంత్రి డా ఏ చంద్రశేఖర్ కార్యదర్శి ఏ ప్రమీలచంద్రశేఖర్. టీ హర్షిత రెడ్డి 578/600, ఏ హర్షప్రియ 576/600, జి మణిదీప్ 575/600, ఎన్ సమీక్ష 573/600, పి మిత్ర. 572/600, 570 కి పైగా 5 మంది విద్యార్థులు. 560 కి పైగా 11 మంది విద్యార్థులు. 550 కి పైగా 22 మంది విద్యార్థులు. 500 కి పైగా 60 మంది విద్యార్థులు గ్రేడ్ లో 92 మంది విద్యార్థులు. ఈ సందర్భంగా ఏ ప్రమీలచంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల ప్రారంభించి 23 సంవత్సరాలు పూర్తి అయ్యింది. ప్రతి సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేక రంగాలలో డాక్టర్లుగా ఇంజనీర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలలో విదేశాలలో స్థిరపడ్డారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం మా లక్ష్యం. మారుతున్న విద్యానుసారం ఐఐటీ పౌండేషన్ కూడా ఇస్తున్నాం. గత సంవత్సరం నుండి నూతనంగా CBSE పాఠశాలను ప్రారంభించాం. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, రమాదేవి, శివప్రసాద్, మహేందర్, మహేష్, ప్రతాప్, వెంకట్, రహిమా, స్వర్ణలత, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

## - మే 20 తేదిన సమ్మె ను విజయవంతం చేద్దాం



షాబాద్: మే 01(విజన్ ఆంధ్ర): షాబాద్ మండల కేంద్రంలో, అంతారం మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రం వద్ద సిఐటియు జెండాను ఎగరవేసి మే దేను ఘనంగా నిర్వహించారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ గురువారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో షాబాద్ మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో మేడే సందర్భంగా సిఐటియు జెండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ...మేడే స్ఫూర్తితో కార్మికులు వారి హక్కుల కోసం పోరాటం చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేయాలని సూచించారు.ఈ నెల 20వ తేదిన దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని అన్నారు.లేబర్ కోడ్స్ ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలు అవుతుందని,ఉద్యోగ భద్రత ఉండదని, ప్రమాద బీమా ఉండదని అన్నారు. కార్మికులను శ్రమను దోచుకోవడానికి నాలుగు లేబర్ కోడ్స్ బిజెపి ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు.మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను షాబాద్ మండల కేంద్రంలో విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో మిషన్ భగీరథ కార్మికులు,గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్



ఖమ్మం బ్యూరో, మే- 01 ( విజన్ ఆంధ్ర ): వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు https://neet.nta.nic.in పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ అధ్యక్ష రేసులో రామర్తి గోపి?



నిజామాబాద్జిల్లా ప్రతినిధి, మే01(విజన్ఆంధ్ర ): నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్ష రేసులో రామర్తి గోపి మొదటి వరుసలో ఉన్నారు. జిల్లా సీనియర్ నాయకుల అండదండలు ఆయనకు ఉండడంతో దాదాపుగా రామర్తి గోపి పేరు ఖరారైనట్టు సమాచారం. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన యువ నేతగా కలిసొచ్చే అంశాలుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు మాజీమంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి లు రామర్తి గోపి పేరు సిఫారసు చేసినట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది. యువజన నేతగా రాజకీయ ఆరంగ్రేటం చేసిన రామర్తి గోపి పార్టీలో చురుకైన కార్యకర్తగా అంచలంచెలుగా ఎదిగారు. విస్తృతంగా పార్టీ కార్యక్రమాలతో పాటు అదిస్థానం పిలుపు మేరకు పలు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత ప్రభుత్వ హాయంలో ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలో పాల్గొని పోలీసు లాఠీ దెబ్బలకు గురయ్యారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ లో పట్టున్న నాయకుడిగా నగర కాంగ్రెస్ వైపు యువత మొగ్గు చూపేలా కృషి చేశారు. ఇదిలా ఉండగా పార్టీ సంస్థగత కమిటీల నియామకం పై హైకమండ్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా మంగళవారం డిచ్ పల్లి లో సంస్థగత బలోపేతంపై కసరత్తు ప్రారంభించింది. దీంతోపాటు మే నెలలో పూర్తిస్థాయి కమిటీలను భర్తీ చేసే యోచనలో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే జిల్లా అధ్యక్షునితో పాటు నగర అధ్యక్షులు ఆయా కమిటీలను ఏర్పాటు చేస్తారన్న సంకేతాలు వెలువడ్డాయి . దీంతో ఆశవాహుల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షునితో పాటు నగర అధ్యక్ష ఎంపిక సవాల్ గా మారింది. జిల్లా అధ్యక్ష పదవికి సీనియర్ నాయకులు పోటీపడుతుండగా,, యువనేతలు నగర అధ్యక్ష పదవి రేసులో నిలిచారు. ఈ పదవికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రామర్తి గోపి, రాంభూపాల్, బొబ్బిలి రామకృష్ణ, గడుగు రోహిత్, గన్ రాజ్ తదితరులు పోటీ పడుతున్నారు. డిచ్పల్లిలో జరిగిన సమావేశంలో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి తో పాటు, పార్టీ జిల్లా పరిశీలికుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లు పార్టీ పదవులపై స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు దక్కుతాయని వెల్లడించారు. దీంతో యువజన కాంగ్రెస్ లో చురుకుగా వ్యవహరించి, సీనియర్ల మన్ననలు పొందిన రామర్తి గోపి వైపే హైకమాండ్ మొగ్గు చూపుతూన్నట్లు తెలుస్తుంది. సీనియర్లతో పాటు మెజార్టీ కాంగ్రెస్ శ్రేణులు సైతం రామర్తి గోపికి అర్బన్ పగ్గాలు అప్పజెప్పాలని కోరుతున్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగుల భర్తీ కొరకు అప్లికేషన్ చేసుకోవాలని కోరిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి




సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి మే 1: ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో అగ్నివీర్వాయు(మ్యూజిసియన్) ఉద్యోగాల భర్తీకి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ అవకాశాన్ని జిల్లాలో ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. 01 జనవరి 2005 నుండి 01 జులై 2008 మధ్య జన్మించి మెట్రిక్యూలేషన్/ 10 వ తరగతి పాసై లేదా తస్సమాన పరీక్ష పాసైన వారు అర్హులని అన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 11వ తేదీ లోగాhttps://agnipathvayu.cdac.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.శారీరక పరీక్ష, ప్రావీణ్య పరీక్ష, రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్ ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ బెంగళూర్(కర్ణాటక) లో ఉంటుందని అన్నారు. ఇతర వివరాల కొరకు 09511947457 నెంబర్ ను మరియు మెయిల్ ఐడి: defender-rollers@gov.in ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎస్.ఎస్.సి ఫలితాల్లో శ్రీ చైతన్య విదార్థుల ప్రభంజనం







హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 1( విజన్ ఆంధ్ర ): ఎస్.ఎస్.సి పరీక్షల ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల, ఐ.పి.యల్, హన్మకొండ విద్యార్థులు జయకేతనం. ఎగురవేశారు. కనీ వినీ ఎరుగని రీతిలో అద్భుతమైన ఫలితాలు సాధించారు. ముత్యాల అజరేష్ 592, సాయి సుసజ్ఞ - 588 మార్కులతో ఉన్నత స్థానంలో నిలిచారు. 100% ఉత్తర్ణతతోపాట 5మందికి పైగా విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను, వాద్గార్జుల తల్లి దండ్రులను పాఠశాల డైరెక్టరు మల్లంపాటి శ్రీధర్ , శ్రీ వాద్య డి.జి.యం చేతన్, ఎ.జి.యం రాజేశ్వరరెడ్డి, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ, ఐ.పి.యర్, యం.పి. యల్ ఇంచార్జిలు ఉదయ్, ఆనంద్ అభినందంచారు.

# రథయాత్ర 2025 శ్రీ జగన్నాథ్ ధామ్ నుండి చెక్క పని నిర్మాణంపూరి ధామ్



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి మే 1: జగన్నాథుడు అనగానే ముందుగా గుర్తొచ్చేది రథం. అయితే స్వామి వారు ప్రయాణించే రథాలు కూడా చాలా ప్రత్యేకంగా తయారు చేయబడి ఉంటాయి. ఈ రథాన్ని ఎక్కువగా వేప చెట్టు యొక్క చెక్కతో మాత్రమే తయారు చేయబడుతుంది. మరే ఇతర లోహాలను వినియోగించరు. పవిత్రమైన వృక్షాల చెక్కను ఉపయోగించి చేస్తారు. జగన్నాథుడి రథం మొత్తం 16 చక్రాలతో ఎంతో ప్రత్యేకంగా తయారు చేయబడుతుంది. మరో వింత విషయం ఏమిటంటే, జగన్నాథుని విగ్రహానికి కానీ, ఆయన సోదరుడు అయినటువంటి బలరాముడు మరియు సోదరి సుభద్ర విగ్రహాలకు కానీ చేతులు, కాళ్లు, పంజాలు ఏమీ ఉండవు. ఇలా లేకపోవడానికి వెనుక ఒక పెద్ద పౌరాణిక చరిత్ర ఉంది. ప్రాచీన కాలంలో విశ్వకర్మ విగ్రహాలను తయారు చేసే వారట, అలా ఓ నాడు జగన్నాథుని, ఆయన సోదరుని, సోదరి విగ్రహాలు ఒక గదిలో తయారు చేస్తున్న సమయంలో ఆ ప్రాంతం యొక్క రాజు గది తలుపులు తెరిచి లోపలికి రావడంతో మధ్యలోనే నిలిపి వేసాడట విశ్వకర్మ. అప్పటికింకా పాదాలు, చేతులు పూర్తి కాలేదట...ఇక అప్పటినుండి అదే ఆచరణ కొనసాగుతోంది. ఇక ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. సాధారణంగా అన్ని ఆలయాల ఆవరణలో పక్షులు ఎగరడం గుమికూడడం వంటివి చూస్తుంటాం. కానీ పూరి జగన్నాథుని ఆలయం మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ దేవాలయంపై నుండి ఒక పక్షి కూడా ఇప్పటివరకు ఎగరడం ఎవరూ చూసింది లేదు. ఈ దేవాలయ ఆవరణలో పక్షులు అసలు ఉండవు. అంతే కాకుండా ఈ దేవాలయానికి పై నుండి విమానాలు సైతం వెళ్లవు ఎందుకంటే ఈ ఆలయానికి అయస్కాంత శక్తి ఉందని చెబుతుంటారు. పూరి జగన్నాథ్ మందిరంపై ఎప్పుడూ ఒక జెండా ఉంటుంది. అయితే ఇది గాలి వీచే దిశలో కాకుండా వ్యతిరేక దిశలో ఎగురుతూ అందర్నీ ఆశ్చర్య పరుస్తుంది. కాని దీని వెనకున్న కారణాలు ఏమిటి అన్న వివరాలు ఇప్పటికీ రహస్యంగానే ఉన్నాయి.ఇలా ఎన్నో అద్భుతాలు దాగి ఉన్నాయి.

# ఇకపై ATM లలో రూ.200, రూ100 నోట్లే.. ఆర్బీఐ కీలక నిర్ణయం..!

సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి మే 1: దేశంలోని 75 శాతం ATM లలో సెప్టెంబర్ 2025 నాటికి 100, 200 రూపాయల నోట్లను అప్‌లోడ్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకులను ఆదేశించింది. RBI చేసిన ఈ సూచన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో రూ.500 రూపాయల నోటును కూడా రద్దు చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.? మరి ఈ అంశంపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం..బ్యాంకింగ్ నిపుణుడు, వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా ప్రకారం.. దేశంలోని ఏటీఎంలద్వారా ఉపసంహరించుకునే నగదులో రూ.100, రూ.200 నోట్లపై ఆధారపడటాన్ని పెంచాలని ఆర్‌బిఐ కోరుకుంటోంది. అలాగే, నగదు కోసం రూ.500 నోటుపై ఆధారపడటాన్ని తగ్గించాలని అనుకుంటోంది. పెద్ద నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రూ.2000 నోట్లను చెలామణి నుండి తొలగించింది. రూ.2000 నోటును చెలామణి నుండి తొలగించినట్లే, రూ.500 నోటును కూడా చెలామణి నుండి తొలగించబోతున్నారా? అంటే దీనికి రిజర్వ్ బ్యాంక్ మాత్రమే సమాధానం చెప్పగలదు. కానీ సూచనలు ఇలా ఉన్నాయి. అది ఇప్పుడే జరగవచ్చు లేదా జరగకపోవచ్చు కానీ రాబోయే సంవత్సరంలో జరిగితే అది పెద్ద విషయం కాదని రానా అంటున్నారు.ఇండియాలో డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరిగాయని, డిజిటల్ కరెన్సీ ఈ-రూపాయిని ప్రవేశపెట్టడానికి ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తోందని రాణా అన్నారు. అటువంటి పరిస్థితిలో రిజర్వ్ బ్యాంక్ కూడా కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించాలని కోరుకుంటుంది. నిజానికి, ప్రభుత్వం నోట్ల ముద్రణకు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న నోట్లను ATM లలోఎక్కువచెలామణిలోకితీసుకురావాలనికోరుకుంటోంది. రూ.2000 నోటు లానే రూ.500 నోటు సరఫరాను క్రమంగా ఆర్బీఐ తగ్గించాలని భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు. అందుకే దేశంలో చిన్న నోట్ల చెలామణిని పెంచవచ్చు. రాణా ప్రకారం.. రూ.500 నోట్లను నిల్వ చేసుకునే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు..

# బెజ్జంకి మండలం లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఫిర్యాదులను స్వీకరించిన అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర) ప్రతినిధి మే 1: సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల బెజ్జంకి మండలంఇందిరమ్మ ఇండ్ల సందర్శనలో భాగముగా అదనపు జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ బెజ్జంకి మండలములోని వీరాపూర్ గ్రామామును సందర్శించడం జరిగినది. గ్రామములోని లబ్దిదారులతో నేరుగా మాట్లాడడం జరిగినది. వారి యొక్క ఇబ్బందులను స్వయముగా అడిగి తెలుసుకున్నారు. బేసమేట్ లెవెల్ బిల్లులు రావడం లేదని, నలుగురికి మంజూరీ లేదని వార్కి మంజూరీ ఇప్పించగలరాని కోరినారు, లబ్దిదారులు మిగతా 44 మంది వెంటనే ప్రారంబించుకోవాలని వెంట వెంటనే డబ్బులు ఇప్పించుటకు ప్రయత్నిస్తామని అదనపు కలెక్టర్ తెలిపినారు. ఇందిరమ్మ ఇండ్ల విషయములో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా త్వరలో పరిష్కరించుతామని అదనపు కలెక్టర్ గ్రామస్తులకు తెలియచేసినారు. ఈ కార్యక్రమములో Housing PD Sri Damodar Reddy , MPDO, MPO, AE ( PR), APM, RI బెజ్జంకి మండలము పాల్గొన్నారు.

# బత్తుల సోమయ్యకు డాక్టరేట్

## ఉద్యమకారుడికి దక్కిన అరుదైన గౌరవం




ఖమ్మం బ్యూరో, మే 1.( విజన్ ఆంధ్ర): హైదరాబాదులో రవీంద్ర భారతిలో జరిగిన న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ. వారు నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమకారుడు ఖమ్మం జిల్లాకు చెందిన బత్తుల సోమన్నకు. అరుదైన గౌరవం. డాక్టర్ జోసెఫ్ పాలంగి చే. ప్రధానం చేయబడింది డాక్టరేట్ పొందిన సందర్భంగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీజేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి. చంద్రన్న ప్రసాద్. రాజేంద్ర ప్రసాద్.భోగి పద్మ. మచ్చ పద్మ. డోలక్. యాదగిరి. సోమన్న కుటుంబ సభ్యులు. బత్తుల పంకజ. కొండపర్తి సాంబశివరావు భవిత. పక్రుద్దీన్. రామస్వామి రాజేష్. వెంకటేశ్వర్లు అశోక్ సింగ్. తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....



కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లపూర్ మండలం జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం జీడిమెట్ల గ్రామంలోని లైన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా లో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు చేరుకొని ముందుగా సరస్వతి పూజ, జ్యోతి ప్రజ్వలనతో సమావేశాన్ని ప్రారంభించారు.పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కొన్ని సంవత్సరాల విరామం తర్వాత ఒక్క చోట చేరిన ఆ క్షణాలు ఉద్వేగభరితంగా మారాయి. ఒకరునొకరు ఆప్యాయంగా పలకరించుకొని బాగోద్వేగానికి లోనయ్యారు. తమ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. పదో తరగతి పాసై 23 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం వల్ల స్నేహాలు బలపడతాయని వారు తెలిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి మెమొంటోలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులు మాజీ ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మూర్తి అలనాటి ఉపాధ్యాయులు గోపాలకృష్ణ,మోహన్ రెడ్డి, యాదగిరి మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన చిన్నారులు తమను గుర్తించుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించడం మరపురానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో 2001- 2002 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 01(విజన్ ఆంధ్ర) : కార్మికుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం యూనియన్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సలహాదారులు గుమ్మడి ప్రసాద్, ట్రెజరర్ కుడిపాక కోటేశ్వరరావు, కమిటీ మెంబర్లు మంగీలా కాసిం, రియాజ్, సారయ్య, సల్లూరి భాస్కర్, అల్లం నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్మికులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభిత వనంలుగా తీర్చిదిద్దుతాం

**మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**
**మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం ,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది**
**PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి మే 1( విజన్ ఆంధ్ర ): మియపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథమ్ చెరువు సుందరికరణలో భాగంగా Nexus select Malls కంపెనీ వారి CSR ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించిన PAC చైర్మన్ ఆరెకపూడిగాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని గుర్నాథమ్ చెరువు లో చేపడుతున్న సుందరికరణ పనులను హైడ్రా అధికారులకు దగ్గరుండి వివరించారు. చెరువు సుందరికరణ పనులను దశల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనులను వివారించారు. చెరువులో జరుగుతున్న పనుల పై హైడ్రా అధికారులు PAC చైర్మన్ ద్వారా వివరాలు తెలుసుకోవడం జరిగినది. చెరువును CSR నిధులతో సుందర శోభిత వనంగా తీర్చిదిద్దడం జరుగుతుంది అని. చెరువులో చేపడుతున్న ప్రతి పనిని వివరించడం జరిగినది. చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని PAC చైర్మన్ మియపూర్‌లో అన్ని చెరువులకు సుందరికరణ భాగ్యము



కలిగినది . త్వరలోనే మియపూర్ రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని , చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. మియపూర్ లోని చెరువులకు కు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువులకు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చెరువుళ్లుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,చెరువుల పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని Nexus Select Malls ,IGUS, HDFC బ్యాంక్ CSR ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (UGD) నిర్మాణం,అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో



చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని,అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని తెలియచేసారు. అదేవిధంగా చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువుల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది . త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి గతంలో చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే . అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని,చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని PAC చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హైడ్రా DE నాగరాజు, DE మోహన్ , హైడ్రా టెక్నికల్ కన్సల్టెన్సీ యూనిస్ మరియు సిబ్బంది నాయకులు మోహన్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో ఎదగడానికి అవకాశం ఉన్న ఏకైక రాజకీయ సంస్థ కాంగ్రెస్ పార్టీ..



శేరిలింగంపల్లి మే 1 (విజన్ ఆంధ్ర): దార్శనిక నాయకుడు సేవకు నిబద్ధత తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు,అందుకే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి మరియు రాజకీయాల నాణ్యత మెరుగుపడుతోంది అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ . ఈరోజు టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ కేఎల్సిసి కన్వెన్షన్ నందు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఏఐసీసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి మధు యాష్కి గౌడ్ ,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జ్ లు,డివిజన్ అధ్యక్షులు,నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుందని,మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం అని,అభివృదే ప్రధాన లక్ష్యంగా తాము ప్రజలకు,మైనార్టీలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటాం అని కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ,మీతో నడుస్తాం అని అన్నారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ . కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవ ఎప్పటికీ మరువ లేనిదని,కాంగ్రెస్ పార్టీ ముఖచిత్రం,భారత రాజకీయాల భవిష్యత్తు,దేశం పట్ల దార్శనికత కలిగిన,రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే రాహుల్ గాంధీ రాజకీయాల్లో మాకు ఆదర్శం, స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఇక మన రాష్ట్రానికి వస్తే మనకు శక్తివంతమైన నాయకత్వం ఉందని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎల్లప్పుడూ కార్యకర్తకు అండగా ఉంటూ,కాంగ్రెస్ క్యాడర్ కు మద్దతు ఇచ్చి,ప్రోత్సహించే విధంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపు కు అనుగుణం గా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తూ,పార్టీ పిలుపును స్వీకరించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి నీ పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో గెలవాలి ..

**గతంలో దుర్మార్గ పాలన చేసింది బిఆర్ఎస్ పార్టీ నే..!**
**రాజకీయంలోకి వచ్చి ఆస్తులు పోగొట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ నాయకులది..**
**ఖబర్దార్ జగదీశ్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి..**
**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..**



సూర్యాపేట మే 01:(విజన్ ఆంధ్ర): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి పై సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మండిపడ్డారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏ మాత్రం దమ్ము ధైర్యం ఉంటే జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో గెలవాలని అన్నారు. ఒక ఇంజనీర్ గా కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు... జగదీష్ రెడ్డి ఇక్కడ ఇంజనీర్‌గా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కట్టాడు, రెండు ప్రజలకు ఉపయోగపడకుండా పోయాయి. నీ చరిత్ర అంతా నాకు తెలుసు, కాంగ్రెస్ నాయకులకు ఆస్తులు లేవు. అత్యున్నత ఉద్యోగాన్ని వదిలేసుకుని రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు పోగొట్టుకున్నాడే తప్ప ఉత్తంకుమార్ రెడ్డి ఏమి సంపాదించుకోలేదు. ఆయనకున్న శ్రీనగర్ కాలనీలో గజం ఐదు లక్షల ధర ఉన్న స్థలాన్ని సైతం పోగొట్టుకున్న విషయం గుర్తు చేశారు. ప్రస్తుతం పదేళ్లు మంత్రిగా చేసిన నీ ఆస్తులు మీ నాయకుడి ఆస్తులు ఎన్ని ఉన్నాయో ప్రజలందరికీ తెలుసన్నారు. ధాన్యం కొనుగోళ్ల లెక్కలు కావాలని అడుగుతున్నావు ఆన్లైన్లో కొడితే లెక్కలు వస్తాయి నీకు లెక్కలు చెప్పాలంటే మేము చెబుతాము మంత్రి చెప్పాల్సిన పనిలేదు. కాలేశ్వరం జలాలను ఎన్డీఎస్ నివేదిక ప్రకారమే నీళ్లు ఇవ్వలేకపోయామని తెలిపారు. మా సివిల్ సప్లై శాఖ మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి అయినా ఉత్తంకుమార్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వాడకూడని భాష వాడి సమాజంలో విలువ లేని మాటలు మాట్లాడటం ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తాటిపాముల గ్రామానికి చెందిన వారు భారతదేశం యుద్ధ విమానాలు 23 ఎన్నో యుద్ధాలు వారి నాయకత్వంలో నడవడం జరిగింది దాని తర్వాత వారు భారత దేశ రాష్ట్ర పలికి ప్రోటోకాల్ సెక్యూరిటీ ఆఫీసర్ గా ఉండి ప్రజాసేవ చేయాలనే ఒక ఉదేశ్యం తోటి పెద్ద స్థాయి నుంచి కోదాడ అసెంబ్లీకి పోటీ చేసి అతి తక్కువ ఓట్లతోటి ఆనాడు చివరిలో టికెట్ తెచ్చుకొని కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది వారు పోటీ చేసిన దాని తర్వాత 99 నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా వారి సతీమణి రెండుసార్లు కోదాడ శాసనసభ్యులుగా భారీ మెజారిటీతో వారు గెలవడం జరిగింది. జగదీష్ రెడ్డి 2004వ సంవత్సరం హుజూర్నగర్ లో ఎమ్మెల్యేగా పోటీ చేసి 46000 ఓట్ల తేడాతో ఓటమి చెంది ఇక్కడ సూర్యాపేటకు వచ్చి స్థిరపడ్డాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ కరీం, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చింతమల్ల రమేష్,తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ,రాష్ట ,ప్రభుత్వాలు కార్మిక హక్కులను విస్మరిస్తున్నాయి

**మత విద్వేషాలు కాదు, నిరుద్యోగం , ఉపాధి కోసం మాట్లాడండి**
**టి యు సి ఐ ఆధ్వర్యంలో ఆర్మూర్ లో మే డే ర్యాలీ బహిరంగ సభ**
**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ రూలర్, కామారెడ్డి సంయుక్త జిల్లాల కార్యదర్శి వి.ప్రభాకర్**

ఆర్మూర్ మే01:(విజన్ ఆంధ్ర ): ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని మేడే కార్యక్రమాన్ని నిర్వహించి బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది . తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం ముత్తన్న మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించి సభకు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ రూలర్ కామారెడ్డి సంయుక్త జిల్లాల కార్యదర్శి వి ప్రభాకర్. హాజరయ్యారు వారు మాట్లాడుతూ పని గంటలు తగ్గించాలని ఇంగ్లాండులో కార్మిక నాయకులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తే ఇంగ్లాండ్ ప్రభుత్వం వారిని ఉరిశిక్ష విధించింది, క్షమాభిక్ష కోరుకొండని అడిగిన వారు కోరుకోకుండా భవిష్యత్ తరాల కార్మిక సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తూ పొందిన అమరత్వాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి.

చికాగోలో చిందిన రక్తం ఆ అమరవీరుల త్యాగం, వారి త్యాగాలను స్మరిస్తూ కార్మిక హక్కులను సాధించాలి. మన ప్రాంతంలో బీడీ కార్మికుల ఉద్యమానికి అనేక దశాబ్దాల చరిత్ర ఉందనీ అనేక సంవత్సరాలుగా బీడీ కార్మికుల కోసం సరైన పనికి సరైన వేతనం కోసం ,బీడీ కార్మికుల పింఛను కోసం, పెద్ద ఎత్తున పోరాటాలు చేసాము. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల కోసం వారి జీవన ఉపాధి ఉద్యోగ భద్రత కోసం ఆర్మూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను



నిర్మించాం అనేక రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులు వారి యొక్క సమస్యలపై వారి యొక్క హక్కులపై కార్మిక సంఘం ఎప్పుడు వెన్నంటే ఉంది. నేడు మన హక్కులను మనం కొట్లాడి తెచ్చుకున్న కార్మిక హక్కులను ,చట్టాలను, నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తా ఉంది. శ్రమతో కూడిన వేతనాన్ని ఇవ్వడం లేదు. ఎనిమిది గంటల పని దినాన్ని రూపుమాపి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తా ఉన్నారు . అంబానీ ఆదాని పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు దేశాన్ని, కార్మిక చట్టాలను అప్పజెపుతున్నారు. ఇది నరేంద్ర మోడీ నిరంకుశ వైఖరికి నిదర్శనం మోడీ కార్మిక వ్యతిరేకి అనే దానికి ఉదాహరణ . ప్రశ్నిస్తే ,మా హక్కులు మాకు కావాలి అంటే దేవుడి పేరుతో, మతం పేరుతో, రాజకీయాలు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని ఒక చీకటి యుగం వైపు తీసుకెళ్తున్నారు. కావున మనం మళ్లీ పెద్ద ఎత్తున దేశంలో ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉంది. మీ హక్కుల కోసం మీ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మీ వెంట ఉంటుందని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవారం సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాజేశ్వర్ సత్తెక్క , డివిజన్ నాయకులు, అరవింద్, తూర్పాటి శ్రీనివాస్, నజీర్ పద్మ లక్ష్మి సునీత మరియు కార్మికులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు కాలువకు భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

**గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూములిచ్చిన రైతులకు పరిహారాన్ని వెంటనే చెల్లించాలి**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**
**హనుమకొండ కలెక్టరేట్ లో రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 1( విజన్ ఆంధ్ర ) : గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం హనుమకొండ జిల్లా పరిధిలోని వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, పరకాల నియోజకవర్గంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపు, జాతీయ రహదారుల నిర్మాణ పనులలో పూర్తి చేయాల్సిన వాటిపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ సంపత్ రావు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా పనులకు సంబంధించిన పురోగతిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను మే చివరి నాటికల్లా ప్రాథమిక డిక్లరేషన్ పూర్తి చేయాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భాగంగా భూములు కోల్పోతున్న పరకాల దామెర శాయంపేట ఆత్మకూర్ మండలాల పరిధిలోని గ్రామాల నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆర్డీవో నారాయణ ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఫీల్డ్ పనులను త్వరగా పూర్తిచేయాలని జాతీయ రహదారుల శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు విజయలక్ష్మి, జ్యోతి వరలక్ష్మి దేవి, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలి
## తమ్మినేని వీరభద్రం డిమాండ్

ఖమ్మం బ్యూరో ,మే 1 (విజన్ ఆంధ్ర): నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలి కార్మిక చట్టాలు కు తూట్లు పొడిచే చట్టాలు తెస్తే కార్మిక వర్గం మొత్తం కూడా తిరగబడుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా స్థానిక బోస్ సెంటర్లో ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో బహిరంగ సభ జరిగింది ఈ బహిరంగ సభకు అధ్యక్షత సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు వహించారు. ఈ సందర్భంగా ముందుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కామ్రేడ్ అమరజీవి ఎర్ర శ్రీకాంత్ కి ఆయన చిత్రపటానికి పూలమాలవాసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1896లో అమెరికా రాజధాని అయినటువంటి చికాగో నగరంలో ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికులు తమ 18 గంటల పని దినాన్ని తగ్గించాలని కోరుతూ సమ్మెకు పిలిపు ఇస్తే ఆ సమ్మె సందర్భంగా ప్రదర్శన నిర్వహిస్తుంటే ఆ ఫ్యాక్టరీల యజమాన్యం కార్మికులపై తుపాకీ తూటాలతో కాల్చి చంపారు ఆనాడు నెత్తురైపారుతున్న వరదలో కార్మికులు తమ తెల్లచొక్కాలని విప్పి ఆ పారుతున్న రక్తంలో తమ చొక్కాలను ముంచి ఇదే మా ఎర్రజెండా ఇదే మా కార్మికులు జెండా ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అని చెప్పేసి కార్మికులు ఆ నినాదమే ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల నినాదమై ఈరోజుకు తమ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే



ఉన్నారు కార్మిక వర్గం అలాంటి కార్మికుల్ని పెట్టుబడి దారి వర్గాలతో ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కుమ్మక్కై 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను కుదింపు చేస్తూ కేవలం నాలుగు చట్టాలు చేస్తూ కార్మికుల హక్కుల కాలరాసే విధంగా చట్టాలు రూపొందించింది. కార్మిక వర్గం ఈ మే డే రోజు సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాం మీరు గనక ఆ చట్టాలను రద్దు చేసుకోకపోతే పాత చట్టాలను కొనసాగించకపోతే కార్మిక వర్గం ప్రజలు మొత్తం కూడా ఈ ప్రభుత్వాల మీద తిరగబడుతుంది. ఇంకా బీజేపీ ప్రభుత్వం చేసిన నాలుగు చట్టాలలో కార్మికులకు హాని చేసే చట్టాలు ఎక్కువ ఉన్నాయి అంటే ఒక ఫ్యాక్టరీలో పని చేసే కార్మికులు యూనియన్లు పెట్టుకోకుండా సంఘాలు పెట్టుకోకుండా అలాగే తమ సమస్యలపై అధికారులకు వినతి పత్రం ద్వారా సమస్యలు విన్నవించుకోకుండా ఇలాంటి చట్టాలు తెస్తూ ఉంది కాబట్టి ఇలాంటి చట్టాలన్నీ వెనక్కి నెట్టకపోతే కార్మిక వర్గం మీద ఈ పెట్టుబడిదారి వర్గం ఇంకా దూకుడుగా ముందుకు పోతుంది కాబట్టి కార్మిక వర్గం మొత్తం కూడా ఐక్యమై పోరాటాలు నిర్వహించాలని కార్మికుల హక్కుల సాధనకై పోరాటాలు చేయాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని చెప్పి ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సందర్భంగా ఈనెల 25న భారతదేశ మొత్తం సమ్మెకు పిలిపించింది ఈ సమ్మెలో అనేక కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయి ఆరోజు మోడీకి కార్మిక సంఘాలు సంగతేంటో తెలుస్తుంది కార్మికులతో పెట్టుకుంటే ఎవ్వరు కూడా చరిత్రలో మిగలలేరని ఇది గమనించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు బండారు రమేష్, సిపిఎం రఘునాథపాలెం మండలం కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనపల్లి శ్రీనివాసరావు , పత్తిపాక నాగ సులోచన, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, షేక్ సైదులు, షేక్ హిమాం, 35 డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, ఎర్ర రంజిత్, మద్ది సత్యం, సిఐటియు జిల్లా నాయకులు ఎర్ర రమేష్, బండారు వీరబాబు, పోతుజార్జి ఎర్ర మల్లికార్జున్, శీలం వీరబాబు, బండారు సునీత, రంగు హనుమంత చారి, నాయిని నరసింహారావు, సోమవారపు సుధీర్, షేక్ బాబు, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బేటి పుల్లయ్య, పాశం సత్యనారాయణ, కొట్టే అలివేలు, భూక్య సుభద్ర, పాశం సైదమ్మ, మీనాల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న - గొట్టిముక్కల పాండురంగరావు



శేరిలింగంపల్లి మే 1 (విజన్ ఆంధ్ర ): ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్బంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ద్వారాక నగర్ లో మేడే వేడుకల్లో భాగంగా ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర చలాన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు పాల్గొన్నారు మరియు తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షులు పులి అమృత్. జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్. మరియు నాయకులు అశోక్ శోభన్ క్రిష్ణ భాజీ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పాండురంగరావు గారు మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుంది. కార్మికులు పోరాడి సాధించిన రోజు ఈరోజు ప్రతి ఒక్కరికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిజేసిన గొట్టిముక్కల పాండురంగ రావు గారు

## ప్రధాని మోదీ అమరావతి టూర్ - సభకు 5 లక్షల మంది , 6600 బస్సులు

సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి 1 మే: అమరావతి పునర్‌నిర్మాణ పనులు పెద్దఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు.ఒక్కొక్క బస్సులో 120 ఆహారపొట్లాలు, 100 అరటిపండ్లు, 120 నీటిసీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది.కిచిడి, చట్నీతోపాటు ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గమధ్యలో ఉన్న ఆరోగ్యకేంద్రాలు,ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి



గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు.ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్?లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోదీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశం చేశారు.

# శ్వేతార్కలో యతీశ్వరుల పూజలు

## పూజల్లో పాల్గొన్న స్థానిక కూడా చైర్మన్

హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 1( విజన్ ఆంధ్ర ): స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారి 27వ వసంతోత్సవాల్లో భాగంగా నేడు రెండోవ రోజు పరమాంస పరిద్వాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు విచ్చేశారు ఈ సందర్భంగా వీరిని దేవాలయ మర్యాదలతో పూర్ణ కలశ మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు తొలుత అన్ని దేవత మూర్తుల దర్శనం చేసుకుని అనంతరం ప్రధాన దేవాలయంలో అభిషేక క్రతువుని స్వయంగా నిర్వహించారు అనంతరం పాదుకాపూజ నిర్వహించుకొని అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక కూడా చైర్మన్ ఎనగాల వెంకటరాంరెడ్డి పాల్గొని ఆశీస్సులు పొందారు.ఈరోజు జరిగిన పూజ కార్యక్రమాలు వివరాలు ఉదయం స్వామివారికి క్షీరాన్నము బెల్లం పానకంతో అన్న సూక్త ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది మరియు సరస్వతీ దక్షిణామూర్తి హయగ్రీవ మూలమంత్ర పూర్వక విద్యా పాశుపత హోమము లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవము మరియు మహారాజ దర్బార్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు రమాదేవి సులోచన శ్రీనమ్మ కవిత



విజయ కోటి ఉమారాణి ఉమాదేవి అరుణాదేవి మహేశ్వరి విజయలక్ష్మి తుమ్మ శ్రీనివాస్ వరికోల్ సాయి తేజ మహేష్ రెడ్డి పాక పవన్ కుమార్ పాక యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొని భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.

# మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీపై ఉద్యమించాలి

## కార్మిక వర్గం బీజేపీకి గుణపాఠం చెప్పాలి
## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
## హనుమకొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా మేడే

హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 1 ( విజన్ ఆంధ్ర ) : మేడే స్ఫూర్తితో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు. దేశ సంపదను తన కార్పొరేట్ మిత్రులకు మోడీ కట్టబెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను రోడ్డున పడవేస్తున్నారని అన్నారు.



కార్మికులు ఉద్యమించకుండా కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను కాలరాశారని అన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ శక్తుల శ్రమ దోపిడీని అరికట్టేందుకు కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బాషబోయిన సంతోష్, కొట్టేపాక రవి, కండే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థుల విజయకేతనం

## - పాఠశాల చైర్మన్ మళిగి ధనశెట్టి











వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 ( విజన్ ఆంధ్ర ) : 2025 పదవ తరగతి ఫలితాల్లో వికారాబాద్ జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థుల సింహగర్జన అని పాఠశాల చైర్మన్ మళిగి ధనశెట్టి కొనియాడారు. ముబషీర్ 582, శ్రీ మనోజ్ఞ 579, వర్షిత్ రెడ్డి 578, అఖిలేశ్వర్ రెడ్డి 574, శ్రీక్షిత 573, భువనకృతి 572, శరణ్య రెడ్డి 572, శ్రీ నిత్యా రెడ్డి 571, యశ్వంత్ 570 మార్కులు సాధించారని సంకల్ప్ విద్యాపీఠం పాఠశాల చైర్మన్ మళిగి ధన శెట్టి తెలిపారు. 570 కి పైగా 9 మంది. 550 కి పైగా 15 మంది. 500కు పైగా 34 మంది విద్యార్థులు తమ విజయకేతనాన్ని సాధించి పాఠశాల గౌరవాన్ని ఇనుమడింప జేశారన్నారు. పదవ తరగతిలో మొత్తం విద్యార్థులు 46 మంది చదువుతుండగా 46 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం సంకల్ప్ విద్యాపీఠం ఉపాధ్యాయుల శ్రమ కొనియాడదగినదన్నారు. జిల్లాలో గణితంలో 100కు 100 మార్కులు సాధించిన ఏకైక పాఠశాల సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థి శ్రీ మనోజ్ఞ అని గుర్తు చేశారు. వందల సంఖ్యలో ఉన్న విద్యార్థుల నుండి వచ్చిన ఫలితం కాదని, కార్పొరేట్ బ్రాంచుల మాయాజాలం అంతకన్నా కాదని స్పష్టం చేశారు. ఇది కేవలం 46 మంది విద్యార్థులతో ఒకే ఒక బ్రాంచ్ నుండి సాధించిన ఘనవిజయమని సంకల్ప్ విద్యాపీఠం చైర్మన్ తెలపడం విశేషం. ఫోరం ఫర్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందిన పదవ తరగతి విద్యార్థి వర్షిత్ రెడ్డి. ప్రాథమిక తరగతుల నుండి ఇంటిగ్రేటెడ్ విధానంతో కూడిన డిజిటల్ విద్యను అందిస్తున్న ఘనత మా పాఠశాల సొంతం. సంకల్ప్ విద్యాపీఠం పాఠశాల చైర్మన్ అధ్యాపక బృందం చిత్తశుద్ధితో కూడినటువంటి నిష్ణాతులైన అధ్యాపకులతో మెడికల్ ఐఐటి జేఈఈ మెడికల్ ఫౌండేషన్ విద్యా బోధన చేస్తున్నామని సగౌరవంగా తెలిపారు. ఈ విద్యా సంవత్సరము నుండి గురుకుల విధానంతో విద్యా బోధన చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఐఐటీఎన్లు, డాక్టర్ల సారాధ్యంలో నడిచే ఏకైక పాఠశాల సంకల్ప్ విద్యాపీఠం అని కొనియాడారు. అధ్యాపకుల, తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణలో సంస్కృతి సంప్రదాయాలతో మేళవించిన ఆధునిక విద్యను అందించడం అభినందనీయం. 2025 – 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నవని, మరిన్ని వివరాలకు సంకల్ప్ విద్యాపీఠం పరిగి, వికారాబాద్ బ్రాంచులలో సంప్రదించాలని సంకల్ప్ విద్యాపీఠం చైర్మన. మళిగి ధనశెట్టి తెలిపారు.

# జనగణనతో పాటు కులగణన ఒక చారిత్రాత్మక నిర్ణయం

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాద్ , మే 01(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి చౌరస్తా లో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రధానమంత్రి నరేంద్రమోది చిత్రపటానికి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి చిత్రపటానికి, ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశ జనగణనతో పాటు కులగణన చేయాలనీ ఒక చరిత్రత్మక నిర్ణయాన్ని కేంద్ర మంత్రి మండలి తీసుకోవడం దేశ ప్రజలందరు హర్షించదగ్గ విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జనగణన,కులగణన ఆధారంగా దేశంలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతుందని తెలియజేసారు. దేశ భద్రత విషయంలో ఈ దేశ పౌరులు ఎంతమంది, ప్రక్క దేశాలైన పాకిస్తాన్, బాంగ్లాదేశ్ వివిధ దేశాల నుండి వచ్చిన అక్రమ చొరబాటుదార్లు, రోహింగ్యలు ఎవరనేది పూర్తి లెక్కలు తెలుతాయన్నారు.కేంద్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయానికి



దేశ ప్రజలు, మేధావులు అందరు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం ఈ విజయం మాదే అంటు గొప్పలు చెప్పుకునే సిగ్గు మాలిన పని చేస్తుంది అన్నారు.దేశాన్ని 60 ఏళ్ళు కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఎందుకు దేశమంతట కులగణన నిర్వహించలేదని ప్రశ్నించారు.దీనికి రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన ఒక తప్పుల తడక అని అన్నారు. ఒక సామజిక వర్గాన్ని సంతృప్తి పరిచి బీసీలకు అన్యాయం చేసారన్నారు, తెలంగాణాలో నిర్వహించిన కులగణన చెత్త బుట్టలో వేయడానికే ఉపయోగ పడుతుందని, కాంగ్రెస్ నాయకులే దాన్ని తగలపెట్టిన విషయాన్నీ గుర్తు చేసారు.దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహించే జనగణన, కులగణన పారదర్శకంగా ఉంటుందని దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేల అందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేల, అందరికి సమాన హక్కులు, రిజర్వేషన్స్ అందించడానికి ఇది ఒక మైలు రాయిల ఉపయోగపడుతుందని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన ఎసిబి : ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు

హైదరాబాద్,మే1(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళ్తుంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు- ప్రకటించింది. 20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబద్దారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ఈఎన్‌సీ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

# శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

హైదరాబాద్,మే1 : శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాప్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాఫ్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్ కి సహకరించిన గ్రౌండ్ స్టాఫ్ ని డీఆర్ఐ అధికారులు పట్టు-కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టు-కుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 3 కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాల నిర్వహించాలి

## గోకేనపల్లి వెంకటేశ్వర్లు

ఖమ్మం ఆర్సి, మే 1( విజన్ ఆంధ్ర ): చికాగో కార్మికుల చిందిన నెత్తుటి రక్త తర్పణతో ఎరుపెక్కిన సుత్తి కోడవలి మేడే జెండా కార్మిక నాయకుల అమరత్వం వేలాదిమంది కార్మిక పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు మేడే ఈ మేడే కార్మిక వర్గ పోరాటానికి త్యాగానికి సంఘటిత శక్తికి చైతన్యానికి ప్రతీక కార్మిక వర్గం ఐక్యమై తమ హక్కుల కోసం పోరాడితే ఉద్యమిస్తే హక్కులను సాధించుకోగలమని ఆత్మ అవిశ్వాసం మేడే ప్రపంచ దేశంలోని 139 మేడేను ఈరోజు జరుపుకోబోతున్నారు ఈ సందర్భంగా ఆనాటి నుండి నేటి వరకు కార్మిక స్థితిగతులను వచ్చిన మార్పులపైన భవిష్యత్తు పోరాటాల పైన కార్మిక సంఘాలు దృష్టి సారించి కార్మికులను పోరాటంలోకి తీసుకురావాల్సిన బాధ్యత టి యుసిఐ సంఘం మీద ఉన్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి గోగినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు .ఈరోజు 139వ మేడే జెండాలను ఖమ్మం నగరంలోని పాశ్రామిక ప్రాంతమైనటువంటి యూపీహెచ్ కాలనీ కైకుండేగూడెంలో 6 సెంటర్స్ జెండాలు ఆవిష్కరించుకొని ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ కొచ్చి అక్కడ టియుసిఐ జెండాని నగర కార్యదర్శి కే శ్రీనివాస్ ఆవిష్కరించారు .అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర వారు మాట్లాడడం జరిగింది వారు మాట్లాడుతూ కార్మికులకు హక్కులు కావాలని




అమెరికాలోని చికాగో నగరంలో ఏ మార్కెట్ వద్ద పార్రామిక కార్మికులు ఆందోళన చేపట్టారు ఆనాడు పరిశ్రమల్లో 12 గంటల నుండి 16 గంట వరకు పనిచేసేవారు కుటుంబంతో కంటే కంపెనీలో గడిపే కాలం ఎక్కువ దుర్భర పరిస్థితిలో పనిచేశారు పారిశ్రామిక పెట్టుబడుదారులు యాజమాన్యాలు కార్మికుల శ్రమ శక్తిని జలగల్లా పీల్చుకొని లబ్ధి పొందిన స్థితి ఉన్నాది ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన కొన్ని పారిశ్రామిక కార్మికులు ఉద్యమం ప్రారంభించి యాజమాన్యాల కొమ్ముకాసే ప్రభుత్వంపై సమ్మె నిర్వహించి పోరాటాల నిర్వహిస్తున్న కార్మికులపరిస్థితి నాడు ఏర్పడ్డది ఆ కార్మికుల రక్త తరపున నుండి ఏర్పడ్డ జెండా మేడే జెండా మేడే జెండా అంటే కార్మికుల హక్కులను సాధించుకున్నటువంటి రోజు నేడు నరేంద్ర మోడీ అధికారంలోకొచ్చినంగా 40 రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది దేశంలో ఆదాని అంబానిలకు అనుకూలంగా కార్మిక చట్టాలు తయారుచేసి కార్మికులను శ్రమను దోచుకునే విధంగా నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని కావున నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన మెడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించి తన హక్కులు కాపాడుకోవడానికి సంఘటితంగా పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపును జరిగింది అనంతరం టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస పాల్గొని మాట్లాడుతూ వేలాదిమంది హమాలీలు ఈ జిల్లాలో పనిచేస్తున్నారు, వారికి ఎలాంటి సంక్షేమ బోర్డు లేదు వారికి చట్టాలు కూడా లేవు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి 60 సంవత్సరాలు దాటిన హమాలిలకు 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన రాబోయే కాలంలో కార్మికుల ఐక్యంగా ఉద్యమం చేయాలని వారన్నారు ఈ మేడే జెండా ఆవిష్కరణ అనంతరం బైపాస్ రోడ్ లో మేడే కార్మికులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మరియు ప్రదర్శనలు టి యు సి ఐ ఖమ్మం నగర నాయకులు బొమ్మకంటి రమేష్ జలగం రమేష్ మరియు కోటేష్ వెంగళరావు రామకృష్ణ వెంకన్న వీరయ్య నాచపోయిన శ్రీను కృష్ణ పావురాల ఐలయ్య సంగయ్య సిల్వరాజు దాసు భానోత్ రవి భానోత్ రమేష్ తిరుపయ్య బజారు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సేవలు అభినందనీయం....

### -ప్రెస్ క్లబ్ చలివెంద్రాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ ఏసీపీ నారాయణ



నిజామాబాద్ మే01 (విజన్ ఆంధ్ర): జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు.ప్రతి యేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమ న్నారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏసీపీ నారాయణ ప్రారంభించారు.జిల్లాలో ఎండలు మండుతున్నాయని వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మైనర్ డ్రైవింగ్ పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ లు ఉంటాయని తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.మైనర్ లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# చికాగో కార్మికుల రక్త తర్పణమే మే డే

## టి. యు. సి. ఐ. మండల కార్యదర్శి భూక్య రవి




ఖమ్మం ఆర్చి మే 01 (విజన్ ఆంధ్ర): రఘునాథ్ పాలెం మండలం రాంక్యతండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం ముందు టి యు ఐ సి మండల కార్యదర్శి భూక్య రవి జెండా ఎగరేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే లోతు లక్ష్మణ్ మాట్లాడుతూ చికాగో నగరంలో 139 సంవత్సరాల క్రితం కార్మికుల వారి హక్కులను పని గంటల కోసం పోరాడుతున్న క్రమంలో అప్పుడు ఉన్న ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరపడం వలన వేలాదిమంది కార్మికులు మరణించారు రక్తం వేరులై పారుతున్న క్రమంలో కార్మికుడు తన చొక్కాను ఎర్రటి రక్తంలో ముంచి ఎగురవేసిన జెండానే నేడు మేడే అని ఆయన కొనియాడారు కార్మిక అందరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులకు చిన్న చూపు చూస్తుందని కార్మికులకు వెట్టి చాకిరీ ఎక్కువగా చేయిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కెలోతు.పాపారావు ధరావత్ లక్ష్మణ్ పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోద్ ప్రేమ్ సింగ్ పి వై ఎల్ మండల కార్యదర్శి ఇస్లావత రమేష్ పార్టీ మండల నాయకులు కెలోతు.ఎంకన్న గుగులోతు.లచ్చు ధరావత్ మల్సూర్ తేజావత్ రాంప్రసాద్ ధరావత్ శంకర్ ధరావతు వస్త్రం ధరావత్ బాబు గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మే డే వేడుకలు

మధిర ఆర్ సి., మే 1 (విజన్ ఆంధ్ర): మే డే సందర్భంగా స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నందు ఘనంగా మే డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం ఉపాధ్యాయ ఉద్యమ పథకాన్ని ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షత జరిగిన సమావేశంలో మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య TAPRPA నాయకులు జిల్లా కార్యదర్శి మీరా ఖాన్లి మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా శ్రమ దోపిడీ జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ దోపిడీ రూపం మారింది మినహా కార్మికులు సాధించవలసిన సమస్యలు చాలా ఉన్నాయి. వాటి కోసం నిరంతరం శ్రామికుల ఐకమత్యంగా పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. 8 గంటల పని దినం కోసం గతంలో శ్రామికులు పోరాడిన దానికి చిహ్నంగానే మనం ఈనాడు లిమే డేలి జరుపుకుంటున్నాము. ఇప్పటికీ కూడా అనేక రంగాలలో శ్రమ దోచుకుంటున్నారని బహుళ జాతీయ కంపెనీలు అనేక రకాలుగా కార్మికులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలనిలి నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కోశాధికారి లిబి. చెన్నయ్య, , ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, మండల కార్యదర్శిలు ఊట్ల కొండలరావు ధని శెట్టి భాస్కరరావు లాల్ అహ్మద్, కూరపాటి రమేష్ ,సంగు కృష్ణాంజనేయులు, లంక నాగేశ్వరరావు, మహమ్మద్ రఫీ,



బొబ్బిళ్ళ పాటి. రమేష్ బాబు, దారిశెట్టి మహేంద్ర కుమార్. జేర్పుల లక్ష్మణ్, ఇర్రి సుధాకర్, పటాన్ బాజీ ఖాన్, తదితర ఉపాధ్యాయులు మేడే ఉత్సవాలలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యాంశేతర విషయాలపై నైపుణ్యాలను పెంపొందించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ, మే 01 (విజన్ ఆంధ్ర) : చదువుతోపాటు, విద్యార్థులను పాఠ్యాంశేతర విషయాల పట్ల నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.పాఠ్యాంశేతర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. శిక్షణ శిబిరానికి వచ్చిన పిల్లలతోజిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ సబ్జెక్టు అంటే ఇష్టమని ?ఎలాంటి ఆటలు ఇష్టమని, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో చెస్ ఆడి చెస్ ను నైపుణ్యంగా ఎలా ఆడి గెలవాలో మెలకువలను తెలియజేశారు.విద్యార్థులు చిన్నప్పటినుంచే చదువుతోపాటు ,అన్ని విషయాలలో ముందు ఉండాలని అన్నారు. శిక్షణ శిబిరాన్ని నల్గొండ పట్టణంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు ,స్కెచ్ పెన్లు, వాటర్ కలర్స్ పంపిణీ చేశారు .పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ గేమ్స్, డాన్స్ ,హస్తకళలు, డ్రాయింగ్ మరియు పెయింటింగ్, కెరియర్ గైడెన్స్, నైతిక విలువలు, స్టోరీ టెల్లింగ్ తదితర అంశాలలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి, నాగార్జునసాగర్ బాలకేంద్రం పర్యవేక్షకులు మరియు నల్గొండ బాల కేంద్రం ఇంచార్జ్ బాలు, తదితరులు ఉన్నారు .

# పదవ తరగతి ఫలితాలలో ఆర్మూర్ నారాయణ విద్యార్థుల హవా

ఆర్మూర్ మే01:(విజన్ ఆంధ్ర ): ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఇచ్చిన మార్కుల పరంగా చూస్తే డి. రాఘవేంద్ర 589 మార్కులు సాధించి ఆర్మూర్ డివిజన్ లోనే ప్రథమ స్థానంలో నిలిచారని, బి. సాన్వి 583 సాధించిన రెండవ స్థానంలో నిలిచిందని తెలపారు. మొత్తం 44 విద్యార్థులు ఉండగా అందులో 580 కి పైగా 6 మంది విద్యార్థులు 570 కి పైగా 8 మంది విద్యార్థులు 560 కి పైగా 7 మంది విద్యార్థులు 550 కి పైగా 8 మంది విద్యార్థులు 540 కి పైగా 4 మంది విద్యార్థులు 520 కి పైగా 3 విద్యార్థులు మిగిలిన విద్యార్థులు ఎ0తా ప్రథమ శ్రేణిలో పాసై ఆర్మూర్లోనే కొత్త రికార్డులను సృష్టిం చారని తెలిపారు. ఈ వేడుకలలో పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి , డీజీఎం రమణ రెడ్డి , ఏజీఎం శివాజీ మాట్లాడుతూ. పదవ తరగతి రెండవ బ్యాచ్ లోనే ఇంత అద్భుత మైన ఫలితాలను అందించడానికి సహకరించిన తల్లి-




దండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.
నిజామాబాద్ జిల్లాలోనే రెండవస్థానంలో నారాయణ విద్యార్థులు నిలిచినందుకు గాను వర్షం వ్యక్తం చేశారు.
ము రాబోయే సంవత్సరంలో కూడా ఇంతకంటే అద్భుత మైన ఫలితాలను అందించాలని తెలిపారు. ఈ ఆనందో-త్యాహంలో నారాయణ పాఠశాల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపుకు ఎక్కువ సంఖ్యలో లారీలను ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మే 01 (విజన్ ఆంధ్ర) : రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడా లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో సరైనన్ని లారీలు లేకపోవడం వల్ల ధాన్యం తరలింపు మందకోడిగా నడుస్తున్నదని తెలుసుకొన్న జిల్లా కలెక్టర్ లారీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎక్కువ వాహనాలు ఏర్పాటు చేసి తక్షణమే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ధాన్యాన్ని తరలించేందుకు సకాలంలో ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించినప్పటికీ స్పందించనందుకు గాను లారీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .అవసరమైతే కాంట్రాక్టర్ కు చెల్లింపులు ఆపాలని చెప్పారు. ధాన్యం సేకరణ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్య తప్పదని ఆమె హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.మిల్లర్లు సైతం వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు సరైన తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని అధికారులను



ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిట్యాల లో ఉన్న ఉదయ రైస్ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని, అలాగే హమాలీలు సైతం త్వరితగతిన ధాన్యాన్ని దించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు 7,8 లారీలు మాత్రమే ఏర్పాటు చేయగా, ఇంకా ఎక్కువ మొత్తంలో లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర)బీ విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో గాయత్రి గ్రామర్ పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 500 పై మార్కులు వచ్చిన సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వారిని అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు స్థానిక సమస్యలపై తన వద్దకు వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థుల, భావితరాల భవిష్యత్తుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగానికి ముఖ్య ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, స్నాక్స్ పౌష్టిక పదార్థాలతో కూడిన ఆహారం అందించడం



జరుగుతుందన్నారు.. మన రాష్ట్రంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మంచి ఫలితాలు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలలు, సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లాండ్ ఫార్మా కంపెనీలో కార్మికుల జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర)బీ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర ముఖ్యమైనదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గండిమైసమ్మ, గ్లాండ్ ఫార్మా కంపెనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలం గౌడ్ కార్మికుల జెండాను ఎగరవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ %శ్రీ% మాట్లాడుతూ. మే డే సందర్భంగా కార్మిక శ్రమజీవులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమాను




అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ కార్మిక నాయకులు, కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



ముధోల్,మే 01(విజన్ ఆంధ్ర): వెసవి కాలం ప్రారంభ దృష్ట్య గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ నసీరొద్దీన్,తహసీల్దార్ లింగమూర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు, గురువారం మండల కేంద్రమైన తానూర్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్లో పంచాయతీ కార్యదర్శులు,ఈజీయస్ టీఎ,ఎఫ్ఎ లతో సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామ పంచాయతీల వారిగా కార్యదర్శులతో త్రాగునీటి సమస్యలు ఉన్న గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు,త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు,అవసరమైతే ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేసి ప్రజలకు త్రాగునీరు అందించాలని సూచించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వెసవి కాలం దృష్టి గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు,పారిశుధ్య లోపించకుండా గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని,ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు,త్రాగునీటి సరాఫర చేసే పైప్ లైన్లు ధ్వంసం చేస్తే చర్యలు తీసుకోవాలని అన్నారు,ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సినియర్ అసిస్టెంట్ అనంత విశ్వేశ్వర రావు,మీనన్ భగీరథ జెఈ పృథ్వి రాజ్,టెక్నికల్ అసిస్టెంట్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,టీఎలు పాల్గొన్నారు..

# కేంద్ర ,రాష్ట్ర ,ప్రభుత్వాలు కార్మిక హక్కులను విస్మరిస్తున్నాయి

**-మత విద్వేషాలు కాదు, నిరుద్యోగం ,ఉపాధి కోసం మాట్లాడండి**
**- టీ యు సి ఐ ఆధ్వర్యంలో ఆర్మూర్ లో మే డే ర్యాలీ , బహిరంగ సభ**
**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి వి.ప్రభాకర్**



నిజామాబాద్ , మే 01( విజన్ ఆంధ్ర): ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( టీ యు సి ఐ) ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని మేడే కార్యక్రమాన్ని నిర్వహించి బహిరంగ సభను ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం ముత్తన్న మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించి సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లాల కార్యదర్శి వి ప్రభాకర్.హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పని గంటలు తగ్గించాలని ఇంగ్లాండులో కార్మిక నాయకులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తే ఇంగ్లాండ్ ప్రభుత్వం వారిని ఉరిశిక్ష విధించిందని, క్షమాభిక్ష కోరుకొండని అడిగిన వారు కోరుకోకుండా భవిష్యత్ తరాల కార్మిక సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తూ పొందిన అమరత్వాన్ని మనం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. చికాగోలో చిందిన రక్తం ఆ అమరవీరుల త్యాగం, వారి త్యాగాలను స్మరిస్తూ కార్మిక హక్కులను సాధించాలని, మన ప్రాంతంలో బీడీ కార్మికుల ఉద్యమానికి అనేక దశాబ్దాల చరిత్ర ఉందనీ అనేక సంవత్సరాలుగా బీడీ కార్మికుల కోసం సరైన పనికి సరైన వేతనం కోసం ,బీడీ కార్మికుల పింఛను కోసం, పెద్ద ఎత్తున పోరాటాలు చేసామన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికుల కోసం వారి జీవన ఉపాధి ఉద్యోగ భద్రత కోసం ఆర్మూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్మించామన్నారు. అనేక రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులు వారి యొక్క సమస్యలపై వారి హక్కులపై కార్మిక సంఘం ఎప్పుడు వెన్నంటే ఉందని. నేడు మన హక్కులను మనం కొట్లాడి తెచ్చుకున్న కార్మిక హక్కులను ,చట్టాలను, నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని,శ్రమతో కూడిన వేతనాన్ని ఇవ్వడం లేదు. ఎనిమిది గంటల పని దినాన్ని రూపుమాపి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారన్నారు. అంబానీ ఆదాని పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు దేశాన్ని, కార్మిక చట్టాలను అప్పజెపుతున్నారని, ఇది నరేంద్ర మోడీ నిరంకుశ వైఖరికి నిదర్శనం . మోడీ కార్మిక వ్యతిరేకి అనే దానికి ఉదాహరణ . ప్రశ్నిస్తే ,మా హక్కులు మాకు కావాలి అంటే దేవుడి పేరుతో, మతం పేరుతో, రాజకీయాలు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశాన్ని ఒక చీకటి యుగం వైపు తీసుకెళ్తున్నారన్నారు. కావున మనం మళ్లీ పెద్ద ఎత్తున దేశంలో ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని మీ హక్కుల కోసం మీ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మీ వెంట ఉంటుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవారం సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాజేశ్వర్ సత్తెక్క, డివిజన్ నాయకులు, అరవింద్, తూర్పాటి శ్రీనివాస్, నజీర్ పద్మ లక్ష్మి సునీత,కార్మికులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బురాన్ పల్లి జాతర మహోత్సవానికి వచ్చిన శాసనసభాపతికి శుభాకాంక్షలు


### కాంగ్రెస్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 01 (విజన్ఆంధ్ర) : ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికామని బురాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ అన్నారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోగల బురాన్ పల్లి గ్రామంలో శ్రీ పూర్ణ లింగేశ్వర నందీశ్వర ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధ గురువారాలలో ఘనంగా నిర్వహించారు. జాతర మహోత్సవానికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శ్రీ పూర్ణ లింగేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# దేశ రక్షణలో 19 ఏళ్లు.....

## హవల్దార్ బగ్గని సంతోష్ పదవి విరమణ





మంచిర్యాల ప్రతినిధి మే 01,(విజన్ ఆంధ్ర): దేశ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇండియన్ ఆర్మీలో చేరి 19 ఏళ్లుగా అపారమైన సేవలు అందించి బుధవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో హవల్దార్ బగ్గని సంతోష్ పదవి విరమణ చేశారు. అనంతరం స్వగ్రామమైన మంచిర్యాల కు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు ఘనంగా స్వగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హవల్దార్ బగ్గని సంతోష్ 19 సంవత్సరాలు భారత ఆర్మీలో దేశసేవ చేసిన విధానం గర్వకారణమన్నారు. మన దేశం కోసం ప్రదర్శించిన త్యాగాలు, ధైర్యం మరియు విధేయత ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయన్నారు. దేశ సేవ చేసే అవకాశం మా కుటుంబ సభ్యునికి దక్కడం మాకు ఎంతో గర్వకారణమని తెలిపారు.

సంతోష్ పదవీ విరమణ శుభ సందర్భంగా దేశం కోసం చేసిన సేవ,అపారమైన కృషికి తామంతా గర్వపడుతూ ధన్యవాదాలు తెలియజేశారు. మీ జీవితంలో ఈ కొత్త అధ్యాయం మీకు శాంతి, ఆనందం మరియు మంచి ఆరోగ్యాన్ని తెస్తుందని ఆకాంక్షించారు.

## రాజుపేటలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

### ద్విచక్రా వాహనలతో భారీ ర్యాలీ





మంగపేట మే 01 ములుగు (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మంగపేట :మండలం రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్య క్షులు పిండిగా నా గరాజు, ఉపాధ్య క్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి హుస్సేన్ అధ్యక్షతన ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం నడిమి గూడెం దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుండి దగ్గర నుంచి రమణక్కపేట ఊరు చివరి వరకు భారీ ద్వి చక్ర వాహనల ర్యాలీ నిర్వహించి రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ దగ్గర నినా దాలు చే సి జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటీయూ నాయకులు రవి కార్మికులు బాలు, రమేష్,కృష్ణ,చెంచ య్య,రవి,సతీష్,వెంకటేష్,సత్యనారాయణ,సర్వేష్,కుమార స్వామి,సంతోష్, పుల్లా రావు,సలీమ్, శ్రీను,నాగ సమ్మయ్య, శివ,పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**



వనపర్తి జిల్లా మే 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని నార్లపూర్, వనపర్తి జిల్లాలోని ఎదుల ఫేజ్ 2 రిజర్వాయర్లను సందర్శించారు. మధ్యాహ్నం ఎదుల రిజర్వాయర్ వద్ద హెలికాప్టర్ ద్వారా చేరుకోగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మంత్రికి పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి. సంతోష్ , ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో కలిసి ఎదుల రిజర్వాయర్ ఫేజ్ 2 ను పరిశీలించారు. అనంతరం ఎదుల టన్నెల్ ను సందర్శించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ ఎస్. ఈ విజయ భాస్కర్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# పదవ తరగతి 2025 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల విజయభేరి



K. SHIVA *581/600*
సిరికొండ మండల్ టాపర్

V. SAHARSHA
573/600

R. RACHANA
572/600

నిజామాబాద్ మే01:( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ సిరికొండ మండలం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి 2025 ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. పాఠశాలకు చెందిన కె. శివ (581/600), వి. సహర్ష (573/600), ఆర్. రచన (572/600) లతో పాటు 560కి పైగా 26 మంది విద్యార్థులు, 500 పైగా 73 మంది విద్యార్థులు సాధించడంతో పాటు వందశాతం 88/88 ఉత్తీర్ణత సాధించినట్లు సత్యశోదక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చేర్మెన్ రావుట్ల నర్సయ్య తెలిపారు. నిరంతర శ్రమ, పట్టుదల ఆత్మవిశ్వాసంతో విద్యాభ్యాసం చేస్తే అద్భుత ఫలితాలు సాధించ గలమని అందుకు ఈ అత్యుత్తమ ఫలితాలే నిదర్శనమన్నారు. గ్రామీణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతో ముకాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ అత్యుత్తుమ ఫలితాలను సాధిస్తున్న ఏకైక పాఠశాల సత్యశోధక్ పాఠశాల అని తెలుపారు. ఈ విజయాల కృషిలో భాగాస్వాములైన బోధన సిబ్బందికి, సంపూర్ణ సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతభివందనాలు ప్రతికా ముఖంగా తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగు పై రైతులకు అవగాహన



ముధోల్,మే 01 (విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని మహాలింగి గ్రామంలో ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ మరియు ఆయిల్ ఫామ్ ఫ్రీ యూనిక్ కంపెనీ వారు ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా బైంసా డివిజన్ మేనేజర్ అడేపు శేఖర్ ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్న రైతులకు,అలాగే ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే రైతులకు మంచి రోజులు వచ్చేశాయని,ఆయిల్ ఫామ్ ఒక టన్ను ధర 21వెల రూపాయలు చేరుకున్నదని తెలిపారు, బైంసా డివిజన్ పరిధిలో నాటిన పంట ఈ సంవత్సరం దిగుబడి అచ్చే అవకాశాలు ఉన్నయని అన్నారు,అదేవిధంగా కొత్తగా మొక్కలు నాటుకునే రైతులకు అవకాశం ఇంకా ఉందని, ఉద్యాన శాఖ,పరిశ్రమ శాఖ ద్వారా ఉన్నా రాయితీలు ఒక్క ఎకరానికి 50 మొక్కలు మొక్కకు మొక్కక మధ్య దూరం 9x9 మీటర్లు ,రైతు 90శాతం రాయితీపై మొక్కల రైతు కట్టాల్సింది ఒక ఎకరానికి 1000 రూపాయలు మాత్రమే నని,నాటిన మొదటి సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వం 4200 ఎకరానికి చొప్పున ఇవ్వడంజరుగుతుందని, దీంతోపాటు ఆయిల్ ఫామ్ కి డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ, బీ.సీ రైతులకు 90శాతం రాయితీ ఓసి రైతులకు 5 ఏకరాల లోపు ఉంటే 90శాతం రాయితీ ఆపైన ఉంటే 80శాతం రాయితీ మరియు అందరికీ జీఎస్టి వర్తిస్తుందని తెలిపారు,భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ అడేపు శేఖర్,మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పెట్టిన మొదటి సంవత్సరం నుంచి 30 నెలల వరకు వరకు వచ్చిన పూత గేలలను తొలగించాలి,మూడు సంవత్సరాలు పూర్తి అయిన తోటలో వచ్చే సంవత్సరం దిగుబడి వస్తాయి, ఆయిల్ పామ్ పంటలు వచ్చే చీడపీడలు మరియు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కారోబారి కమలాకర్,పీరాజీ,దత్తు,రైతులు పాల్గొన్నారు..

# టిప్పర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి కృషి చేస్తుంది..

**టిప్పర్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు..**

**అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏ ఐ టి యు సి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు.**



సూర్యాపేట మే 01 (విజన్ ఆంధ్ర): టిప్పర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటియూసి వారికి అండగా ఉండి పోరాడుతుందని ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు అన్నారు. కార్మిక దినోత్సవ మే డే పురస్కరించుకొని గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ వద్ద టిప్పర్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డే వేడుకల్లో ఆయన పాల్గొని అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. చికాగో పోరాట అమరవీరుల స్ఫూర్తితో నిర్వహించే మేడే వేడుకలను కార్మికులు ఐక్యంగా నిర్వహించుకోవాలన్నారు. సమస్య ఏదైనా పోరాడితేనే పరిష్కారం అవుతుందని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి అండగా ఉండి పోరాడుతుందన్నారు. టిప్పర్ డ్రైవర్లకు కనీస వేతనంతో పాటు, పనివేళ లను తగ్గించేందుకు ఏఐటియూసి ముందుండి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చామల అశోక్, నిమ్మల ప్రభాకర్, టిప్పర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబుల బోయిన నరేష్, ప్రధాన కార్యదర్శి దండు నాగరాజు,కోశాధికారి ఎల్లుట్ల లింగస్వామి, ఉపాధ్యక్షులు యాదగిరి, ఈద సతీష్,సోడోజు జనార్ధన చారి, కందగట్ల కృష్ణ, శ్రీపతి వెంకన్న, ఎండి రఫీ, కుమార్, పిట్టల నాగరాజు, కుమ్మరి కుంట్ల అంజి, సుక్క శ్రీను, సంద్ర వీరయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఎం.ఎ.టి ఆధ్వర్యంలో ఘనంగా హెూమియో ఫెస్ట్



హైదరాబాద్ (విజన్ ఆంధ్ర)మే 01 : హెూమియో వైద్య పితామహుడు డా.శామ్యూల్ హనిమన్ 270 వ జయంతిని పురస్కరించుకొని , హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం.ఎ.టి ) హైదరాబాద్ ఆధ్వర్యంలో హెూమియో ఫెస్ట్ 2కె25 ' కార్యక్రమం ఖైరతాబాద్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది. హెూమియో ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.ఎన్.ఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పి.వి. నందకుమార్ రెడ్డి,సి.బి.ఐ మాజీ ఉప సంచాలకులు వి.వి.లక్ష్మీనారాయణ హాజరయి దీప ప్రజ్వలన చేసి డా.హానిమన్, డా.ఎన్.రామయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించారు. హెూమియో వైద్య విద్యార్థుల్లో క్లినికల్ సామర్థ్యాలతో పాటు , సృజనాత్మక శక్తిని పోటీ తత్వాన్ని అలవాటు చెయ్యడమే ఈ హెూమియో ఫెస్ట్ ఉద్దేశం అని హెచ్. ఎం.ఎ.టి అధ్యక్షులు డా.కె.గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ప్రముఖ హెూమియో వైద్యుడు , పూర్వ హెూమియో అదనపు సంచాలకులు డా.జి.జనార్ధన్ రెడ్డి , గెస్చర్స్ ద్వారా హెూమియోపతిక్ రెమెడీస్ సెలెక్ట్ చేసే అంశం పై ప్రత్యేక ప్రసంగం చేయగా , అనంతరం ఇండోర్ నుండి వచ్చిన ప్రముఖ హెూమియో వైద్యుడు డా. వైభవ్ జైన్ ఆగ్రో హెూమియోపతి పై డా.ఎన్ రామయ్య స్మారక ఉపన్యాసం చేసారు. ఈ హెూమియో ఫెస్ట్ లో సైంటిఫిక్ సెషన్స్ , క్విజ్ , వివిధ క్లినికల్ అంశాల పోటీలకు తెలంగాణలోని అన్ని హెూమియో వైద్య కళాశాలల వైద్య విద్యార్థులు పాల్గొనగా , విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్.ఎం.ఎ.టి తరపున బి.హెచ్.ఎం.యస్. ఫైనల్ ఇయర్ టాపర్ లకు డా.హనీమన్ అవార్డు అందజేసారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి పూర్వ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి, ప్రముఖ సినీ దర్శకుడు , స్క్రీన్ ప్లే రైటర్ , మారుతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్.ఎం.ఎ.టి . ఉపాధ్యక్షులు డా.కె.యస్.గుప్త, డా. ఆనందరావు మెన్ని , డా.మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు, కోశాధికారి డా.వేణుగోపాల్ గౌరి , ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.ఆర్.గౌతమ్ , డా.చాముండేశ్వరి , డా.ఎన్.రామయ్య స్మారక ఉపన్యాసం స్పాన్సర్ డా.ఎన్. యస్.రఘురాం , సాంకేతిక సలహాదారుడు డా.సి.వి.స్వామి , డా.గణేష్ ఆచార్య ,డా.సతీష్ కృష్ణ ఎం.అన్నపూర్ణ ,డా.ఆర్. సాయి శృతి ల తోపాటు ఇతర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , వైద్య విద్యార్థులు , ఫ్యాకల్టీ , హెూమియో ప్రాక్టీషనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

**- మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలి**
**- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే రామస్వామి**
**- చేవెళ్ళలో ఘనంగా మేడే**




చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనం మే డే అని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా అధ్యక్షులు కే రామస్వామి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం 139వ మే డే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కే రామస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు అన్నారు. 8 గంటల పని దినాలను సాధించుకున్న రోజే మే డే అని మేడే ఆవిర్భావించి 139 సంవత్సరాలు అవుతుందని, అమెరికా దేశంలోని చికాగో నగరంలో పారిశ్రామిక వాడలో 18వ శతాబ్దంలో 16 గంటల పని దినాలు 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గం టలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించారని తెలిపారు. 1923 లో మొదటిసారిగా భారత దేశంలో మే డేను పాటించారని అప్పటి నుంచి ప్రతి యేడు కార్మికులు ఐక్యంగా మే డేను జరుపుకుంటున్నారని అన్నారు. కార్మిక చట్టాలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. మే డే స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శివయ్య, కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల, మీనాక్షి, శివ, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, రామచందర్, మండల పార్టీ కార్యదర్శి ఎండి మక్బూల్, గీత పనివాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, నియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు డాక్టర్ శౌరీలు, కార్మికులు ఇంద్రారెడ్డి, మాధవరెడ్డి, నర్సింలు, శేఖర్, శ్రీకాంత్, కృష్ణ, శీను, పురుషోత్తం, ప్రశాంత్, పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు శేరి రాజు**



చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ప్రజలు, ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు శేరిరాజు అన్నారు. గురువారం ఆయన చేవెళ్లలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. శేరి రాజు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమ కారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5 లక్షలు, ఉచిత వైద్యం, పింఛన్, ఉచిత బస్సు సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు అయినా ఉద్యమకారుల ఊసు ఎత్తకపోవడం విడ్డూరమన్నారు. ఉద్యమ కారులకే కాదు.. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేసే వరకు ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## శ్రమ గొప్పదనాన్ని చాటి చెప్పే రోజే మేడే ఎమ్మెల్యే.అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల (విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీలలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు కార్మికులు ఎంతగానో శ్రమిస్తారని, వారి శ్రమతోనే ప్రజలందరికీ ఆనందం, ఆరోగ్యం సమకూరుతాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకలలో ఆయన పాల్గొని కార్మికులతో కలిసి భోజనం చేశారు. మేడే కానుకగా మున్సిపల్ కార్మికులందరికీ దుస్తులను పంపిణీ చేసారు. మున్సిపాలిటీలో గాని, గ్రామాలలో గాని పరిసరాల పరిశుభ్రత కోసం కార్మికులు అహర్నిశలు పాటుపడతారని ఆయన ప్రస్తావించారు. ఒక్క రోజు ఈ కార్మికులు పని చేయకపోయినా పరిసరాలన్నీ కంపు కొడతాయని, ప్రజలు అనారోగ్యాల బారిన పడతారని చెప్పారు. అందుకే వారు చేసే సేవలు అమూల్యమైనవని అభిప్రాయపడ్డారు. పట్టణాల్లో, గ్రామాల్లో పని చేసే ఈ కార్మికుల కృషివల్లే అందరికీ ఆరోగ్యం సమకూరుతుందని పేర్కొన్నారు. మురికి కాలువలను శుభ్రం చేస్తూ, చెత్త ఎత్తివేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు కార్మికులు ఎంతో కష్టపడతారన్నారు. అలాంటి కార్మిక సోదరులతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నానని అనిరుధ్ రెడ్డి చెప్పారు. కార్మిక సోదరులకు నా వంతుగా అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత మున్సిపల్ కమిషనర్, ఏఎంసి చైర్మన్ రాజు గౌడ్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలలో ప్రభంజనం సృష్టించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు...




కుత్బుల్లాపూర్, మే 1 (విజన్ ఆంధ్ర): చదువుతోపాటు, క్రమశిక్షణ తో మెలిగే విద్యార్థులకు ఫలితాలు వెతుక్కుంటూ వస్తాయని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, రాజేశ్వరి 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్ 2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన సందర్భంగా వారిని అభినం దించారు. అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపాల్ కోమలాదేవి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని, విద్యార్థులపై ఉ పాధ్యాయులు ఎంత బాధ్యత తీసుకుంటారో తల్లిదండ్రులు కూడా వారిపై అంతే బాధ్యత తీసుకున్నపుడే విద్యార్థులకు ఈ విధమైన మార్కులు సాధించ గలరని అన్నారు. 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ధీరజ్ 575, జోస్య దుర్గ 571, నిహారిక 566, శరణ్య557, హేమంత్ కుమార్ 548, వర్షిత్ 547, నేహా542, ఐశ్వర్య 529, తనీష్ 527, చతన్513, జాస్మిన్ 506/, సాహితి 505 ఈ విధమైన ఫలితాలు రావడం గర్వంగా ఉందన్నారు.

## లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు తమిళనాట రైతు బలవన్మరణం

చెన్నై,మే1 :లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకు ఒక రైతు బలయ్యాడు. వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తమిళనాడు లోని సేలం జిల్లాలో జరిగింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో బలవంతపు రికవరీ పద్ధతులను అరికట్టడానికి బిల్లును ఆమోదించిన రెండు రోజులకే ఈ మరణం సంభవించింది. జిల్లాలోని వళపడికి చెందిన తుక్కియం పాలయం నివాసి అయిన 55 ఏళ్ల వడివేలు, తన భూమిని తాకట్టుపెట్టి ఓ ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ. 4.80 లక్షల అప్పు తీసుకున్నాడు. ఏప్రిల్ 10న వాయిదా చెల్లించకపోవడంతో, మంగళవారం బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లు- వడివేలుని వేధించడం ప్రారంభించారు. బకాయి చెల్లించడానికి గడువు ఇవ్వడానికి కూడా నిరాకరించారు. దీంతో వేధింపులు భరించలేక వడివేలు పురుగుల మందు తాగి మరణించినట్లు- సమాచారం. రైతు మరణంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకున్నాయి. న్యాయం కోరుతూ రైతు మృతదేహాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. ఆ తర్వాత వజపాడి పోలీసులు ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్ని ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకున్నారు.

# మేడే సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం అన్నదాన కార్యక్రమం

## బుక్క సత్యనారాయణ

ఖమ్మం ఆర్సి మే 1 (విజన్ ఆంధ్ర ): వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కవి సమ్మేళనం టీఎస్ ఆర్టీసీ బస్సు డిపో దగ్గర వెంకట తులసి టవర్స్ ఖమ్మంలో ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ సభాధ్యక్షులుగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా నాయకురాలు పి ఝాన్సీ మే డే విశిష్టత గురించి ఏ దేశ అభివృద్ధికైనా శ్రామికులే పట్టు గో మలు, ఆర్థిక రంగానికి వెన్నుముక లాంటివారు. నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం కార్మిక సోదర సోదరీమణుల ందరికీ మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మేడే విశిష్టత గురించి సవివరంగా సభలో తెలపడం జరిగినది. ఈ సభలో ప్రముఖ రచయిత, కవి, ప్రజా సేవకుడు, కే దేవేంద్ర కి నంది, మరియు బీమ్ పురస్కారాలు పొందినందుకు ఈ సభలో వారిని ఘనంగా సత్కరించు కోవడం జరిగినది.

వారు నేడు మే డే సందర్భంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప... అందుకే కార్మికులంతా ఐక్యంగా పోరాడి మన హక్కు లను సాధించుకోవాలని సభలో మేడే విశిష్టత గురించి వివరంగా చెప్పారు. మేడే దినోత్సవం మేడే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన జరుపుకునే స్మారక దినం ప్రజా సెలవు దినం చాలా దేశాల్లో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి. మే డే ఒక చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగో లో ఉన్న కొంత మంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికి కాకుండా ప్రపంచానికి అంతటికి కొత్త వెలుగును అందించారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయి.. ఈ



చాకిరీ మేం చేయలేమని ప నీముట్లు కింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాడటం చివరకు ప్రాణాలు సైతం త్రుణప్రాయంగా త్య దించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు రీ క్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారనీ వికాస వేదిక సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షులు బుక్క సత్యనారాయణ ఈ సభలో వివరంగా చెప్పారు. సభాధ్యక్షుడు లెనిన్ శ్రీనివాస్. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంతవరకు శ్రమ దోపిడీ ఎక్కువ పని చేయు ఎంచుకోవడం సర్వసాధారణం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళ జాతి కంపెనీలు మొదలైన పీడిత వర్గాలు, శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మిక వర్గం ఆ శక్తులను ప్రతికటించాలని కృత ఉత్సాహంతో పోరాడాలి.. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లేనని శ్రీనివాస్ చెప్పారు. ఈ సభలో ప్రధాన వక్తలుగా ప్రముఖ కవి రచయిత ఎనగందుల దేవయ్య, మహబూబాబాద్ జిల్లా వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షులు కొంపెల్లి రామయ్య, అష్టావధాన పండితుడు రామడుగు నరసింహాచార్యులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఆంగోత్ జయ వాసు, ఉపాధ్యక్షులు యనమనగండ్ల రాజేందర్ వారి సతీమణి, సీనియర్ కవి రచయిత హలవత్ శీతల నాయక్, ములక సురేష్, ములకలపల్లి సంగమేశ్వర రావు, కొత్తపల్లి కృష్ణారావు, గరిడేపల్లి శోభనాద్రి, నల్ల కృష్ణమూర్తి, మందుల వీరభద్రం చిలకాబత్తిని వీరబాబు, కొత్త శంకర్ రెడ్డి, గోవిందు, తదితరులు పాల్గొనగా ఈ సభలో వికాస వేదిక గౌరవాధ్యక్షులు బుక్క సత్యనారాయణ గారి జన్మదిన ఈరోజే కావటం విశేషం....

వీరి జన్మదినం ఘనంగా పూలమాలలతో సాలు పూలతో వెంకట తులసి టవర్స్ లో ఉన్న వారందరూ మహిళలు పురుషులు అందరూ హాజరై వారిని జన్మదినం సందర్భంగా ఘనంగా సత్కరించారు.

అధ్యక్షులు శివరామకృష్ణ పుట్టినరోజును జన్మ దినం, జయంతి అది కూడా అంటారు. ఒక సంవత్సరం పూర్తయి తర్వాత సంవత్సరంలో అడుగుపెట్టే సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఈ ఉత్సవాన్ని జరుపుకో నైనది .. సత్యనారాయణ కవిగా రచయితగా, సామాజిక సేవకులుగా, అపార్ట్మెంట్లో ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. వీరికి ఇటీవలనే నంది పురస్కారం పొందినారు. ఈ పురస్కారం పొందినందుకు కూడా మేము వారిని ఎంతో ఆదరాభిమానాలతో వెంకటతలు సీట్ అవర్స్ లో ఉన్న ప్రతి కుటుంబ సభ్యులందరూ హాజరై వారిని సత్కరించారు. పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ తదుపరి అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బుక్క సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

## సిపిఐ జిల్లా నాయకులు పులిజాల పరశురాములు




కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) మే 1: కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తాలో గురువారం ఉదయం మేడే సందర్భంగా సిపిఐ జెండాను పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి 20లక్షల మంది కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం 7 కోట్ల కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత, తగిన వేతనాలతో జీవిస్తున్నారనీ, మిగతావారు బతుకు భద్రత లేక కొట్టు మిట్టాడు తున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సమాన పనికి సమాన వేతనం' అనే సుప్రీం కోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలనీ అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మార్చేసారని అన్నారు. అసంఘటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదనీ అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ తాలూకా నాయకులు గడ్డం శ్రీనివాసులు నేరటి రాజు బీస మైబు గంజి శివుడు పోలె ప్రశాంత్ నరసింహ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ప్రోక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ (విజన్ ఆంధ్ర) : వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోలు సంబంధించి ఆన్లైన్ ప్రోక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టం పి ఎం ఎస్ లో రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం కోటకద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అప్పాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. సరైన తేమ శాతం,నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లుకు పంపించాలని ఆదేశించారు రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుకు కొనుగోలు వివరాలతో కూడిన కొనుగోలు పత్రం అంద చేయాలని అన్నారు. కొనుగోలు తర్వాత మిల్లుకు పంపే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యం



మిల్లు కు రవాణా చేయుటకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల వివరాలు వెంటనే ఓ పి ఎం ఎస్ లో నమోదు చేసి రైతులకు చెల్లింపులు త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శంకరా చారి, సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, మహబూబ్ నగర్ రూరల్ తహశీల్దార్ సుందరా చారి, తదితరులు ఉన్నారు

# అమ్మలాంటి మాధురి అమ్మ చేతి ఆవకాయ పచ్చడి అత్యంత మాధుర్యం

ఖమ్మం బ్యూరో, మే 1 (విజన్ ఆంధ్ర): వేడి వేడి అన్నంలో కాస్తంత ఆవకాయ పచ్చడి, నెయ్యి వేసుకొని తినడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలవాటు. అందుకే వేసవి కాలం వచ్చిందంటే చాలు.. చాలామంది తమ అమ్మగారింటి నుంచి వచ్చే ఆవకాయ పచ్చడి కోసం ఎదురు చూస్తుంటారు. ఇదంతా ఎందుకంటారా..? అమ్మగారింటి నుంచి ఆవకాయ పచ్చడి రావడం సహజం, కానీ అదే ఆవకాయ పచ్చడి మంత్రిగారి సతీమణి చేతుల మీదుగా తయారై మనం తినే పల్లెంలోకి వస్తే.. ఆ సంతోషమే వేరు కదా! ఈ విషయంలో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీసుకు వచ్చే అభిమానులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అదృష్టవంతులనే చెప్పాలి. ఇంతకీ విషయమేమిటంటే.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురికి అమ్మలాంటి మనసు ఉందని ఆయన ఆఫీసుల్లో పనిచేసే సిబ్బంది చెబుతుంటారు. ఏటా వేసవి కాలం వచ్చిందంటే చాలు.. స్వయంగా మాధురి క్వింటాళ్ల కొద్దీ మామిడికాయ పచ్చళ్లు తయారు



చేయిస్తారు. ఈ పచ్చళ్ల తయారీలో ఆమె కూడా స్వయంగా పాల్గొంటారు. మామిడి తురుము పచ్చడి, సన్న ముక్కల పచ్చడి, లావు ముక్కల పచ్చడి, అల్లం మామిడి పచ్చడి వంటి రకరకాలుగా మొత్తం పది రకాల మామిడి కాయ పచ్చళ్లు తయారు చేయిస్తుంటారు. ఇలా తయారైన పచ్చళ్లను ఏం చేస్తారో తెలుసా? మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తుంటారు. ఆ సందర్భంగా మంత్రి సతీమణి మాధురి చేతుల మీదుగా తయారైన మామిడి కాయ పచ్చడిని కూడా వడ్డిస్తుంటారు. అంతేకాదు పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్, క్యాంపు ఆఫీసు, హైదరాబాద్ లోని తమ ఆఫీసుల సిబ్బందికీ జాడీల కొద్దీ పచ్చళ్లు పంపిస్తుంటారు. మరికొన్ని జాడీల పచ్చళ్లను తమ వియ్యంకుల కుటుంబాలకు, సమీప బంధువులకు కూడా పంపిస్తుంటారు. ఇలా ఏటా పచ్చళ్ల తయారీ ప్రక్రియను మంత్రి సతీమణి మాధురి ఎన్నో ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు.

# నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

## బిసి బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు

హైదరాబాద్,మే1: రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు- మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, ఉన్నారు.

# ప్రతిభవంతుడికి ఘన సన్మానం




జగ్గంపేట మే1: జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 579 మార్కులు తెచ్చుకునే మండలానికి ప్రథమ స్థానంలో నిలిచిన అన్నాందేవుల అన్నం దేవుల సామ్యూల్ రాజును వాళ్ళు తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ కాకినాడ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఎస్ఎస్సి 2025 పబ్లిక్ పరీక్షలు అందరికి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో సన్మాన చేయడం జరిగింది మండలంలో పదవ తరగతిలో ఫస్ట్ వచ్చిన విద్యార్థిని మరియు వారు తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మెమొంటో బుక్కు 10,000 ప్రైజ్ మనీ తో ఘనముగా సన్మానించినారు మండలంలోని ప్రైవేట్ స్కూల్ కంటే గవర్నమెంట్ స్కూల్ లో చదివిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచినందుకు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఇదే స్ఫూర్తితో మంచి ప్రతిభ కనబరిస్తూ ఇంటర్మీడియట్ డిగ్రీలో మంచి మంచి ప్రతిభ సాధించి వారు అభివృద్ధికి కృషి చేయగలరని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసించారు విద్యార్థుల గవర్నమెంట్ స్కూల్ చదివి మంచి మార్కులు సాధించినందుకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి వి ఎస్ రంగారావు, తరగతి ఉపాధ్యాయులు దాడి బాబురావు మరియు ఉపాధ్యాయులను అభినందించారు చదువు చెప్పిన గురువు గారిని తల్లిదండ్రులను మీ సొంత గ్రామమునకు మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పోరాట స్ఫూర్తి మేడే

ఖమ్మం, మే 01 (విజన్ ఆంధ్రా ): ఈ రోజు ఖమ్మం ప్రధాన తపాల కార్యాలయం ముందు మేడే సందర్భంగా అరుణ పతకాన్ని ఆవిష్కరణ బి రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో జెండా ను హెడ్ పోస్ట్ మాస్టారు కల్వల ప్రసాద్ ఎగురవేయగా ఎన్ ఎఫ్ పి ఈ నాయకులు లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను సౌకర్యాలను పాలకులు కాలరాస్తూ మొండి వైఖరి తో నూతన చట్టాలతో సంఘం పెట్టుకునే హక్కు లేకుండా వెట్టిచాకిరిలోకి నెట్టాలని నియం తృత్వ విధానాలు అవలంభిస్తూ పెట్టుబడి దారులకు లక్షల కోట్లురాయితీలు మాఫీలు సౌకర్యాలు కలిపిస్తూ బడుగు బలహీనుల కడుపుకోట్టడం పాలకులకు



ప్రజల పట్ల సవతి తల్లి ప్రేమను ఓలక బోయడమే నని ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ పోరాట మార్గంలో నడవాలని అదే మేడే స్ఫూర్తి అని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పెరుగు నాగేశ్వర్ రావు, ఎస్. వి. రావు, బండి సతీష్, బందేల నాగరాజు మాట్లాడినారు. ఈ కార్యక్రమం లో పోస్టల్ సిబ్బంది రమాదేవి, చంద్రశేఖర్, ఆది నారాయణ, లక్ష్మియ్య తదితరులు పాలుగోన్నారు.

## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం

హైదరాబాద్,మే1 : తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరపున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా గురువారం మరోమారు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. 'ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు.

# పది ఫలితాల్లో ఎడపల్లి మండలంలో 96.96 శాతం ఉత్తీర్ణత....

## మండల ఇంచార్జి ఎంఈవో శివలింగ గాలప్ప వెల్లడి.....




ఎడపల్లి,మే 01:(విజన్ ఆంధ్ర): బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఎడపల్లి మండలంలో బాలికలదే హవా కనబడిం ది.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివిన విద్యా ర్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 96.52 ప్రభుత్వ పాఠశాలల్లో 96.52 శాతం ఉత్తీర్ణ త సాధించినట్లు మండల ఇంచార్జ్ విద్యాధికారి శివలింగ్ గాలప్ప తెలిపారు.గత ఏడు పరీక్ష ఫలి తాల మాదిరిగానే ఈ ఏడు బాలికలే ముందంజలో ఉండి మండల టాపర్లుగా నిలిచారని అన్నారు. మహాత్మ జ్యోతిభాపూలే బాలుర గురుకుల పాఠశా లకు చెందిన విద్యార్ధి ఓ.అఖిల్ 569 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన దాసరి ఆదిత్య 566 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారని,అదే పాఠశాలకు చెందిన జి.వైష్ణవి 564 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలవగా,561మార్కులతో దివ్య,శ్రీనిధి లు నాల్గవ స్థానాల్లో నిలిచారు అని అన్నారు.జడ్పీ హెచ్ఎస్ జాన్కంపేట్ కు చెందిన యు.రసజ్ఞ విద్యార్థిని 542 మార్కులు సాధించి ఐదవ స్థానం లో నిలిచారని ఆయన తెలిపారు.మండలంలో మొత్తం 403 మంది విద్యార్థులు పరీక్షలు రాయ గా 389 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారని ఆయన తెలిపారు.మండలంలో 13 పాఠశాలకు గాను 4 పాఠశాలలు 100 శాతం ఉతీర్ణత సాధిం చాయని,తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల 100 శాతం,పోచారం,జాన్కంపేట్, కుర్నాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని అయన తెలిపారు. జైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 24 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95.83 శాతం ఉతీర్ణత సాధించిందని. నెహ్రూ నగర్ ఉర్దూ మీడియం లో 33 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యా ర్థులు ఉత్తిర్ణత సాధించారని అన్నారు.ఈ సంద ర్భంగా పది ఫలితాల్లో మండలంలో 96.96 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.కేజీబీవీ, మంగళ్ పహాడ్ జడ్పీ హెచ్ఎస్ స్కూల్లలో 80 శాతం ఉత్తీర్ణత సాధించగా, మిగతా పాఠశాలల్లో 90 శాతంకు పైగా విద్యార్థులు ఉత్తిర్ణత సాధించారని తల్లిదండ్రుల ప్రోత్సాహం,ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల కృషి వల్లే మంచి ఫలితాలు సాధించగ లిగామని ఎంఈవో తెలిపారు.

# ఉపాధి హామీ పథకం కింద పెంచుతున్న నర్సరీ మొక్కలు రైతులకు, ఇంటి యజమానులకు ఉపయోగపడే విధంగా ఉండాలి :

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన



నల్లగొండ మే 01 (విజన్ ఆంధ్ర) : ఉపాధి హామీ పథకం కింద పెంచుతున్న నర్సరీల ద్వారా రైతులకు ,ఇంటి యజమానులకు ఇచ్చే మొక్కలు వారికి ఉపయోగపడే విధంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సుప్రియ అన్నారు .ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వేతనం గిట్టుబాటు అయ్యేవిధంగా పనులు చేపట్టాలని అన్నారు. నల్గొండ జిల్లాలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.గురువారం ఆమె నల్గొండ జిల్లాలోని చిట్యాల,నార్కెట్ పల్లి మండలాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులతో పాటు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన పనులను తనిఖీ చేశారు.ముందుగా చిట్యాల మండలం పెదకాపర్తి లో ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. పెద్దద కాపర్తి గుట్టమీద కందకం తవ్వే పనులను చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి రోజు వేతనం ఎంత వస్తున్నదని అడిగారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రోజువారీ వేతనం అధికంగానే వస్తున్నదని, ప్రతిరోజు 250 రూపాయలు పైగానే వస్తున్నదని కూలీలు తెలిపారు.అనంతరం నర్సరీని తనిఖీ చేసి నర్సరీ బాగుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .నర్సరీ నిర్వాహకులతో మాట్లాడుతూ నర్సరీలో ఎలాంటి మొక్కలు పెంచుతున్నారని? ఇళ్లలో పెంచుకునేందుకు ఎలాంటి మొక్కలు ఇస్తున్నారని ?రైతులకు ఎలాంటి మొక్కలు ఇస్తున్నారని? అడిగి తెలుసుకున్నారు. రైతులు పంట పొలాలలో పొలం గట్ల పై వేసుకునేందుకు రైతులకు పనికొచ్చే మొక్కలు ఇవ్వాలని, ఇళ్లల్లో పెరటి మొక్కలను ఇవ్వాలని ఆమె సూచించారు.ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఎక్కువ వేతనం వచ్చే విధంగా పనులు ఇవ్వాలని, పనులు గుర్తింపు సమయంలోనే అలాంటి పనులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చిట్యాల ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం

## - రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
## - బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి జిల్లా మే 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆరోపించారు. గురువారం గోపాలపేట మండలం బుద్దారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును వెలిబుచ్చారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకోచ్చి పక్షం రోజులు కావస్తున్నా అధికారులు తూకాలు చేయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క మేఘాలు కమ్ముకుంటూ ఈదురు గాలులు వీస్తూ ఆకాల వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా నాయకులు రైతే రాజు... రైతు లేనిదే రాజ్యం లేదని.. ఉపన్యాసాలు ఇస్తున్నట్లుగా అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేటప్పుడు అధికారులు ప్రతీ గింజ కొంటామని చెబుతుంటారని, కానీ అమలైనా దాఖలాలు లేవన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదని, గన్నీ బ్యాగుల కొరత ఉందని, కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేని దుస్థితిలో అధికారులు ఉన్నారని, కేంద్రాలను అధికారులు పరిశీలించిన సంఘటనలే లేవన్నారు.డీఎస్ఓ నిర్లక్ష్యం కారణంగానే ధాన్యం కొనుగోలు జరగడం లేదని, దీనిపై కలెక్టర్ గారు కలుగజేసుకుని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుకు రేనట్ల మల్లేష్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, స్థానిక రైతులు రాములు, సత్యం గౌడ్, గురవయ్య, లక్ష్మీ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

## గడ్డం లింగమూర్తి పిలుపు



ఖమ్మం ఆర్సి మే 1 (విజన్ ఆంధ్ర ): ఆర్టీసీ కార్మికుల ఐక్యత వారి శ్రేయస్సే ధ్యేయంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ పనిచేస్తుందని ఆర్టీసీ కార్మిక వర్గానికి నష్టం కలిగించే వైఖరులను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని,మే 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఖమ్మం లోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద పగిళ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటైన మేడే కార్యక్రమంలో గడ్డం లింగమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ సీనియర్ సభ్యులు మిర్యాల వెంకటేశ్వర్లు శ్వేతారుణ మేడే పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా "జోహార్ చికాగో అమరవీరులకు జోహార్ జోహార్,మేడే వర్ధిల్లాలి,ప్రపంచ కార్మికులారా ఏకంకండి,కార్మిక ఐక్యత వర్ధిల్లాలి" అంటూ కార్యకర్తలు నినదించారు.ఈ సందర్భంగా లింగమూర్తి ప్రసంగిస్తూ, భారత కార్మిక వర్గానికి ఎంతో కొంతమేరకు ప్రయోజనకరంగా ఉన్న 44 కార్మిక చట్టాలను కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించడాన్ని నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మే 20వ తారీఖున జరగబోయే జాతీయ సార్వత్రిక సమ్మెలో ఆర్టీసీ కార్మికులందరూ మేడే స్ఫూర్తితో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులను 55 రోజులపాటు సమ్మె చేయించి ఇబ్బందుల పాలు చేసిన గత కేసిఆర్ ప్రభుత్వం ఓడిపోవాలని ఆర్టీసీ కార్మిక వర్గం మొత్తం కోరుకున్నారని,ఆర్టీసీ కార్మిక వర్గం ప్రజలు కోరుకున్న విధంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని ఆర్టీసీ కార్మికు రావలసిన అన్ని రకాల వేతన బకాయిలను చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విద్యుత్ బస్సుల పథకంలో సవరణలు చేసి ఆర్టీసీ సంస్థ నిర్వహించుకునే విధంగా విద్యుత్ బస్సులను ఆర్టీసీలకే అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిపో కమిటీ కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి,ఆర్ఇఎన్ కుమార్,జి బాబు, ఉమా,మణి రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు బిజిబి చారి,రంగా రామారావు,ఆకుతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన మేడే సంబరాలు




మంచిర్యాల ప్రతినిధి మే 01,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లాలో మేడే సంబరాలు అంబరాన్నంటాయి. 139 వ మేడే వేడుకలు పురస్కరించుకుని కార్మిక సంఘాలు ఊరూరా జెండా ఆవిష్కరణ చేసి,ర్యాలీలు నిర్వహించి కార్మిక శక్తిని చాటారు.లిమంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో 139 వ మే డే ను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరించి పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ, అధ్యక్షులు గోగర్ల ఆశయ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు తిరుపతి, క్యాషియర్ ఆవుల శ్రీనివాస్, నాయకులు చిప్పకుర్తి లింగయ్య, యూనియన్ పట్టణ బాధ్యులు అవునూరి లింగయ్య,
అవునూరి సుధాకర్, అవునూరి రాజేశం, బూడిద తిరుపతి, సత్తయ్య, లక్ష్మీనారాయణ, మహిళా కార్మికులు సుజాత, తిరుమల, లక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా గురువారం మంచిర్యాల ఆర్టీసీ డిపో లో జెండా కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు వేడుకల్లో పాల్గొన్నారు. డిపో సెక్రెటరీ గోలి శంకర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడే శక్తి ఎంప్లాయిస్ యూనియన్ కే ఉందన్నారు. ప్రెసిడెంట్ పోలు రాజేశం, డివిజనల్ సెక్రెటరీ మామిడిపెల్లి శ్రీనివాస్,డిపో వైస్ ప్రెసిడెంట్ గాదె శంకర్, రాచర్ల శ్రీధర్,శివారెడ్డి ,రాజన్న తదితరులు

# బీసీ కుల సంఘాలు బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి పుష్పాభిషేకం




కల్వకుర్తి (విజన్ ఆంధ్ర) మే 1: కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో భారత ప్రధానమంత్రి లినరేంద్ర మోడీలి భారీ చిత్రపటానికి బీసీ సంఘాలు అన్ని కుల సంఘాలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పుష్పాభిషేకం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయడం భారతదేశంలోని ప్రతి ఒక్క కులానికి కూడా లాభం చేకూరుతుందని ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని సమన్యాయం జరుగుతుందని దాదాపు శతాబ్దం తర్వాత బీసీల కులగణన వేయడం ద్వారా న్యాయం జరగబోతుందని హర్షం వ్యక్తం చేశారు, కార్యక్రమానికి విచ్చేసిన బిసి సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మేకల రాజేందర్, సదానందం గౌడ్, టి గోపాల్, పుట్టోజు రమేష్ బాబు, శ్రీనివాస్ ఆచారి, సోమోజి, గన్నోజు వేణుగోపాల్ చారి, మాట్లాడుతూ బీసీలకు న్యాయం చేయాలని స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లకు ఒక ప్రధానమంత్రి సంకల్పించడం చాలా గొప్ప విషయమని బిజెపి పార్టీ చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలియజేశారు ఈసందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు
బీసీ సంఘం నాయకులు అన్ని కులాల నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సన్న రకం వడ్లతో పాటు ప్రతి మిల్లరు 5 వేల బస్తాల దొడ్డు వడ్లు విధిగా దించుకోవాలి

## - అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు



వనపర్తి జిల్లా మే 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :సన్న రకం వడ్లతో పాటు ప్రతి మిల్లరు 5 వేల బస్తాల దొడ్డు వడ్లు విధిగా దించుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లర్లు మిల్లు అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యాసంగి సీజన్లో సన్నవడ్లతో పాటు కొంతమంది రైతులు దొడ్డు వడ్లు సైతం పండించారని ఇది దాదాపు జిల్లాలో దాదాపు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉంటుందన్నారు. అందువల్ల సన్న వడ్లతో పాటు ప్రతి మిల్లు 5000 బస్తాల దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా బాయిల్డ్ రైస్ మిల్లులకు 60 శాతం దొడ్డు రకం, 40 శాతం సన్న రకం వడ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మిల్లర్లు తమ మిల్లుకు వచ్చిన ధాన్యాం లోడ్ ను త్వరగా దించుకొని లారీలను తిరిగి పంపించాలని ఆదేశించారు. ధాన్యం తీసుకోవడానికి మిల్లర్లు అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. డిఫాల్ట్ అయి ఉన్న మిల్లర్లు 25% బ్యాంక్ గ్యారంటీ అఫిడవిట్ విధిగా ఇవ్వాలని అదేవిధంగా డిఫాల్ట్ లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. గత సీజన్ సంబంధించి సీఎంఆర్ రైసు ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటివరకు జిల్లా నుంచి 56శాతం పూర్తికాగా ఇంకా 44 శాతం ఇవ్వాల్సి ఉందని తెలియజేశారు.జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్ డిఎం జగన్మోహన్, మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, మిల్లు యజమానులు పాల్గొన్నారు.

# మోడీ గారికి బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు

## బీసీ గణనకు మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - బీసీ సేన ఆనందం వ్యక్తం
## బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



రంగారెడ్డి బ్యూరో, మే01(విజన్ ఆంధ్ర): బీసీ సేన ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని హర్షిస్తూ బీసీ సేన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఇది బీసీ జనాభాకు న్యాయం కలగజేసే దిశగా తీసుకున్న చారిత్రక నిర్ణయంగా వారు అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆదరణీయ బీసీ సేన నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు మరియు ప్రజాస్వామ్యానికి నమ్మకమైన ప్రజానేతలు అందరికీ హృదయపూర్వక అభివాదాలు.నేడు మనం ఇక్కడ ఒక చారిత్రక నిర్ణయాన్ని స్వాగతించేందుకు, ఆనందాన్ని పంచుకోవడానికి కూడగొచ్చాం. బీసీ జనాభా గణనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు తీసుకున్న నిర్ణయం, నేడు దేశంలో సామాజిక న్యాయానికి దిక్సూచి అవుతుంది. ఇది కేవలం గణన కాదు - ఇది బీసీల హక్కుల పునాదిగా నిలుస్తుంది.దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో వెనుకబడిన వర్గంగా ఉండిపోయారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో, ఉద్యోగాల్లో, విద్యలో - అన్ని చోట్లా తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీ సామాజిక సమూహం నిలబడింది.కానీ మోదీ ప్రభుత్వం, ఈన్యాయ పోరాటాన్ని గుర్తించి, దేశం మొత్తానికి ఒక మోడల్ గా బీసీ గణనకు ముందడుగు వేసింది.మేము బీసీ సేన తరఫున ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. మోదీ గారి నాయకత్వంలో దేశంలో ఎలాంటి వర్గం అన్యాయానికి గురి కాకుండా, ప్రతి వర్గానికీ సమానావకాశాలు కల్పించబడతాయని మరోసారి నిరూపితమైంది.ఇప్పుడు మన బాధ్యత పెరిగింది. ఈ గణనపై పూర్తి అవగాహన కల్పించడం, గ్రామాలనుంచి పట్టణాల వరకూ బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయడం మన బాధ్యత. మన కులగణన ఫలితాలు ప్రభుత్వానికి తగిన విధంగా చేరేలా, మన గొంతు రాష్ట్రం నుంచే కాదు - దేశం మొత్తం విన్నట్లుగా చేసేలా మనం పనిచేయాలి.ఈ సందర్భంగా షాద్ నగర్ లోని బీసీ సేన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు చేస్తున్న పోరాటం వల్లే మన కర్తవ్యానికి అర్థం, మన లక్ష్యానికి దిశ లభిస్తోంది. ప్రధాన కార్యదర్శి సుధాకర్, యువత అధ్యక్షులు శివ ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి శేఖరప్ప, ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, కోశాధికారి చందు, సామాజిక ఉద్యమ కారులు అంజక్క, పరుఖ్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, మహిళా అధ్యక్షులు జలజ, టౌన్ అధ్యక్షులు తంగడి పల్లి శంకర్, మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి, చౌదరి గూడ మండల మహిళా అధ్యక్షులు జయమ్మ, నాయకులు కురుమయ్య, నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింహులు, టౌన్ మహిళా ఉపాధ్యక్షులు బాలమణి తదితరులు పాల్గొన్నారు. మోడీ గారికి బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు.

# ఘనంగా మేడే వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 01 (విజన్ ఆంధ్ర) : కార్మిక దినోత్సవం సందర్భంగా కేటీపీఎస్ ఏడవ దశ 15 35 ప్రాంతీయ కార్యదర్శి దన్నయ్య అధ్యక్షతన మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాండురంగాపురం దుర్గా గుడి ముందు నిర్వహించిన ఈ మేడే వేడుకలకు యూనియన్ సెంట్రల్ కమిటి అధ్యక్షులు వజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ట్రాన్స్ఫర్ ల విషయంలో భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, ఐడి నెంబర్ గలిగిన ప్రతీ కార్మికుల కోసం సెంట్రల్ యూనియన్ ఎల్లవేళలా పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కోశాధికారి పుట్ట నాగేశ్వరరావు, ఎం శ్రీధర్, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడి పుల్లారావు, డి నాగేశ్వరావు, బాలాజీనాయక్, టి. రమేష్, ఎం. నర్సిరెడ్డి పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో తల్లీకొడుకుల మృతి

నాగర్ కర్నూలు,మే1: నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం తుమ్మల సుగురు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుదాఘాతానికి గురై తల్లి, కొడుకు మృతి చెందారు. సుగురు గ్రామంలో పిండి గిర్ని పనిలో నిమగ్నమై ఉండగా కొడుకు శ్రీకాంత్ (15)కు విద్యుత్ షాక్ తో విలవిలాడుతుండగా తల్లి జయమ్మ (40) రక్షించడానికి ప్రయత్నించింది. ఇద్దరు విద్యుత్ షాక్ తో మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి ఔట్ సోర్సింగ్ ముఖ్యమంత్రి....

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి...

### నీ రాజకీయ సమాధి కట్టడానికి కొడంగల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారు....జీవన్ రెడ్డి....





నిజామాబాద్,మే01:(విజన్ ఆంధ్ర): రేవంత్ రెడ్డి ఔట్ సోర్సింగ్ ముఖ్యమంత్రి అని, నీ రాజకీయ సమాధి కట్టడానికి కొడంగల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ఆరోపించారు.లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి సమాధి కడతారో తెలుస్తుంది అని,కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయడ మంటే మళ్లీ తెలంగాణను ఆంధ్రాలో కలపడమే నని కలెక్టర్,డిపిసి కార్యాలయాలను దిగ్బంధనం చేస్తామని అన్నారు.గురువారం నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఆర్ఎస్ఎస్ లో పుట్టి,టీడీపీలో పెరిగి కాంగ్రెస్ ఔట్ సోర్సింగ్ సీఎంగా ఉంటూ రేపు బీజేపీలో ఉంటారని ఎద్దేవ చేశారు.ఆయన తెలంగాణ ప్రాడక్ట్ కాదని అన్నారు.

ఇక ప్రతి నిత్యం కేసీఆర్ పై అవాకులు,చవాకులు మాట్లాడతారని ఆయన పేర్కొన్నారు.మొన్న జరిగిన వరంగల్ సభ తో రేవంత్ రెడ్డికి మతి పోయిందని ఎద్దేవ చేశారు.కేసీఆర్ కు గోరి కడతామని అంటున్న రేవంత్ రెడ్డికి రాబోయే స్థానిక ఎన్నికల్లో కొడంగల్ ప్రజలు రాజకీయ సమాధి కడతారని దుయ్యబట్టా రు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఏం పథకాలు అమల్లోకి వచ్చాయని ప్రశ్నించారు.కేసీఆర్ కిట్టు,కంటి వెలుగు,గొర్రెల పంపిణీ,చేపల పంపిణీ,దళిత బంధు పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ఆర్మూర్ సిద్ధుల గుట్ట పై ఒట్టువేసి డిసెంబర్లో చేస్తాం,జనవరిలో రైతు రుణమాఫీ చేస్తామని రైతులను మోసంచేశారని ద్యజమెత్తారు.అదొక్కటే కాకుండా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలపై ఒట్టు వేసి ప్రజలను మభ్యపెట్టి కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధి కట్టే సమయం వస్తుందని హెచ్చరించారు.పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే రేవంత్ రెడ్డికి ఒళ్ళంతా విషమే ఉందని మండిపడ్డారు.ఆయన పేరు మర్చిపోతే కేసులు నమోదు చేయిస్తారని తెలిపారు.రేవంత్ రెడ్డికి స మాధులు కట్టడం కొత్తేమీ కాదని,ఇక హైదరాబాద్ లో మూసి నది పక్కన ఉన్న ఇళ్లను కూల్చేసి సమాధులు కట్టారని,రాష్ట్రంలో టీడీపీ కి సమాధి కట్టాడు అని చెప్పారు.రాష్ట్రంలో కేసీఆర్ ఆనవా ళ్ళు కూల్చేస్తామని నిత్యం రేవంత్ రెడ్డి అంటున్నా రని అన్నారు.నువ్వు కూర్చున్న సీఎం కుర్చీ,సెక్రటే రియట్ కేసీఆర్ ఆన్నవాళ్ళు,అలాగే యాదగిరి లక్ష్మి నరసింహా స్వామి ఆలయం కేసీఆర్ నిర్మా ణం చేశారు,వాటిని కుచేస్తావా? అని ప్రశ్నించారు. అసలైన కాంగ్రెస్ నాయకులను తొక్కేసి సీఎం కుర్చీలో కూర్చున్నారని ఆయన పేర్కొన్నారు. బడేబాయ్ మోదీకి ఇష్టమైన చోటేబాయ్ రేవంత్ రెడ్డి, సీఎం కావడానికి ఆడని అబద్ధం లేదు, చేయని మోసం లేదని విమర్శించారు.కలెక్టర్, డిపిసి కార్యాలయాలను దిగ్బంధనం చేస్తాం అన్నారు.వారం రోజుల్లోగా పంటల కొనుగోళ్ళు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పది వేల మంది రైతులతో డీఎస్ వో, కలెక్టర్ కార్యాలయాలను దిగ్బంధనం చేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి హెచ్చరించారు.నిజామాబాద్ జిల్లా రైతుల కష్టాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,రైతు లను పురుగులను చూసినట్టు చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. డీఎస్ వో తీరు మార్ర కుంటే రైతుల కోపాగ్నిని చవిచూడాల్సి ఉంటు దన్నారు.కేసీఆర్ పదేండ్ల పాలనలో రైతులకు ఏ కష్టం రాలేదన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ మార్పు పేరుతో అధికారంలోకి వచ్చినా ఎలాంటి మార్పు రాలేదన్నారు. అదే కాంగ్రెస్, అదే రాక్షస పాలన అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు మైండ్ బ్లాక్..వరంగల్ సభతో కాంగ్రెస్ నాయకులు మైండ్ బ్లాక్ అయ్యి మాట్లాడుతున్నారని అన్నారు.నిజామాబాద్ రైతులకు ఆంధ్ర వాళ్ళు వ్యవసాయం నేర్పించారని పిసిసి అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతున్నారని అన్నారు.కల్లు గీయడం కూడా ఆంధ్రోళ్లే నేర్పించారంటారేమో అని ఎద్దేవ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాను ఆంధ్రాలో కలుపుతారేమో అని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామ్ కిషన్ రావు. సుజిత్ సింగ్ ఠాగూర్. సుదం రవిచందర్. సుదా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్. నవీన్ ఇక్బాల్. దండు శేఖర్. పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆటో ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మంచిర్యాల ప్రతినిధి మే 01,(విజన్ ఆంధ్ర): ఆటో ఓనర్స్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 139 వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆటో ప్రజాళిక సంఘం చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి, మజ్జిగ పంపిణీ చేశారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్లకి నిత్యవసర సరుకులు రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆటో ప్రజాళిక సంఘం చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ చికాగో అమరవీరుల స్ఫూర్తిగా ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. కార్మికుల హక్కుల కోసం,వారి రక్షణ కోసం చికాగోలో పోరాటాలు చేసి అసువులు బాసిన నాయకులు సాధించిన కష్ట ఫలితమే మే డే అని అన్నారు.కార్మికులకు 8 గంటల పని దినాలు వారికి అలవెన్సు హక్కులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా అమరులైన చికాగో వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్మికులు ఐక్యత ఉంటేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా రేక్కాడితే గాని అడోక్కాడని ఆటో కార్మికులను గుర్తించి ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## టాపర్లను సన్మానించిన పాఠశాల యాజమాన్యం

పరిగి, మే 01(విజన్ ఆంధ్ర ): ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గురువారం పరిగి పట్టణంలోని న్యూ బ్రిలియంట్ హై స్కూల్ యాజమాన్యం, డైరెక్టర్ సుశీల ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్ శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే రోజుల్లో మంచి విద్యను అందుపుచ్చుకొని డాక్టర్లు ఇంజనీర్స్,ఐఏఎస్, ఐపీఎస్ సైంటిస్టులు వంటి ఉన్నత స్థాయిలలో ఉండాలని, గొప్ప గొప్ప ఉద్యోగాలను సాదించుకోవాలన్నారు. పిల్లలు సమాజంలో ఎంత ఎదిగితే తల్లితండ్రులు అంత సంతోషిస్తారని అన్నారు. పేద పిల్లలు విద్యలో మంచిగా రాణించాలని రాబోయే రోజుల్లో తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల టాపర్గా హాస్టల్ విద్యార్థిని సత్య నిశి



ఖమ్మం బ్యూరో, మే 1 (విజన్ ఆంధ్ర): కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ లో ఉంటూ టెన్త్ పరీక్షలకు హాజరైన విద్యార్థి కూసుమంచి మండలంలోని అత్యధిక మార్కులు సాదించిన విధ్యార్ధినిగా నిలిచారు. మండలంలోని తొమ్మిది ప్రభుత్వ జెడ్పి హై స్కూళ్ళు ఉండగా అన్నింటిలోకల్లా కూసుమంచి జెడ్పి హైస్కూల్ లో చదివిన ఎస్సీ బాలికల హస్టల్ విద్యార్థిని సత్య నిశి మొత్తం 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి ప్రభుత్వ విద్యార్డుల్లో మండలంలోనే అగ్రశేణిగా నిలిచారు. కూసుమంచి మండలంలో జీళ్ళ చెర్వు, నేలపట్ల, చెగోమ్మ, మల్లేపల్లి, జక్కేపల్లి,ఈశ్వరమాధారం,నాయకన్ గూడెం,పాలేరు తోపాటు కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జెడ్పి హైస్కూళ్ళు ఉన్నాయి.ఈ 9 హైస్కూళ్ళలో కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ విద్యార్థిని సత్య నిశీ మండలంలోనే టాపర్ గా నిలవడంతో ఆ విద్యార్దిని పలువురు అభినందించారు.ప్రభుత్వ బాలికల హస్టల్ లో ఉంటూ కష్టపడి మండలంలోనే టాపర్ గా నిలవడంతో ప్రశంసించారు.కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ లో మొత్తం132 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా అందులో 117 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలం మొత్తంలో అత్యధిక మార్కులు సాధించిన అయిదుగురు విద్యార్డులు కూడా ఇదే హైస్కూల్ కు చెందడం గమనర్హం. సత్యనిశీ తో పాటు దీప అన్విత (544) ప్రణవి (525), సుహన(511), ప్రియాంక (504) అనే విద్యార్డులకు కూడా 500కు పైగా మార్కులు వచ్చాయి. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హస్టల్ లో మొత్తం 15మంది పదో తరగతి పరీక్ష కు హాజర్ కాగా అందులో14మంది ఉత్తీర్ణులయ్యారు.మండలంలోనే టాపర్ గా నిలిచిన సత్యనిశిని జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి, ఎస్సీ బాలికల వసతి గ్రహ సంక్షేమ అధికారిణి జి వినోధ అభినందించారు.

## దివాకర్ అన్న పెరుగన్నం ప్రారంభోత్సవం



మంచిర్యాల ప్రతినిధి మే 01,(విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివాకరన్న పెరుగన్నం కేంద్రాన్ని గురువారం మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మంచిర్యాల పట్టణంలో దివాకర్ అన్న పెరుగన్నం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని అన్నారు. ప్రతి వేసవి కాలంలో ప్రజలకు మధ్యాహ్నం వేళ కాస్త ఉపశమనం పొందేందుకు చల్లటి పెరుగన్నం పెట్టాలనే ఆలోచనతో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన, రుచికరమైన పెరుగన్నం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రజల్లో బిఆర్ఎస్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అపారమైన గౌరవం ఉందని అన్నారు. పేదల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు.

# ఈనెల 4న రామస్వామిస్మారక పురస్కారం




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర):మే01: ఈనెల 4న కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం 2024 కథ రచయిత్రి శ్రీ ఊహ " బల్కావ్"( బ్యాక్ ప్యాక్ కథల సంపుటి)కు ప్రదానం చేస్తున్నామని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య,ప్రధాన కార్యదర్శి పి.వహీద్ ఖాన్ లు తెలిపారు. ప్రతిసంవత్సరం సాహిత్యంలో గెలుపొందిన కవులకు అందచేస్తున్న సందర్భంగా 2024 సంవత్సరంలో వచ్చిన కథల సంపుటాలను పరిశీలించి ,కథారచయిత్రి శ్రీ ఊహ కు రామస్వామి స్మారక జాతీయ పురస్కారానికి ఎంపికచేశామని తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సింగిల్ విండో సమావేశపు హాల్లో జరిగే సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ,శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,శాసనమండలి సభ్యులు ప్రజాకవి గోరటి వెంకన్న, సిపిఎం సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతారని, ఇట్టి సభకు కవులు కళాకారులు రచయితలు సాహితీ మిత్రులు, విద్యార్థులు ఆలోచనపరులు హాజరై సభను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్లకు మతిభ్రమించింది...

## దేశానికి ఆదర్శంగా సిద్దిపేటను తీర్చిదిద్దాం

**సిద్దిపేట జిల్లా కేంద్రంలో అభివృద్ధిలో ముందంజ ఉంచిన రాష్ట్రంలో ఎక్కడ లేని అభివృద్ధి చూసి కూడా విడ్డూరంగా ఉంది అని -మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి - మున్సిపల్ లో అవినీతి జరిగినట్టు నిరూపిస్తే చైర్మన్ పదవి నుంచి తప్పుకోడానికి సిద్ధం**

**- మున్సిపల్ కు నిధులు విడుదల చేయకపోతే ప్రభుత్వంపై పోరాటానికి మీరు సిద్ధమా?**



సిద్దిపేట జిల్లా (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మే 1: సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ సవాల్సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. గురువారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాల అధికారులు ఇక్కడ అభివృద్ధి చూసి ప్రశంసించారని గుర్తు చేశారు.

మున్సిపల్ లో అవినీతి జరిగిందని కాంగ్రెస్ అనడం హాస్యాస్పదమన్నారు. అవినీతి జరిగినట్టు నిరూపిస్తే మా పార్టీ చైర్మన్ పదవి తప్పుకోవడానికైనా సిద్ధమన్నారు. మున్సిపల్ కు నిధులు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా కాంగ్రెస్ కౌన్సిలర్లు మీ ప్రభుత్వంపై పోరాటం చేసి, నిధులు తెచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల పట్టణంలోని ఏడో వార్డులో స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ తో కలిసి చైర్మన్, వైస్ చైర్మన్లు అభివృద్ధి పనులను ప్రారంభించారన్నారని అన్నారు. 2నిన్న మున్సిపల్ కార్యాలయంలో 5గంటలకు జరిగిన రివ్యూ మీటింగ్ కు మాత్రమే మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారన్నారు. సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఎజెండాతో మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటలకు పూర్తయిందని చెప్పారు. మున్సిపల్ ఎజెండా అంశాలు ప్రజా అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సిద్ధం చేశామన్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారులు తప్పులు చేస్తే ఉన్నతాధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడడం వారి విజ్ఞతకేవదిలేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలను ఎప్పుడు అగౌరవ పరచరని చెప్పారు. ఈకార్యక్రమంలోకౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, కెమ్మసారం ప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, మోయిజ్, నాగరాజు రెడ్డి సాయి కుమార్, తాడూరి సాయి ఈశ్వర్, బ్రహ్మం, వినోద్ గౌడ్, నాగరాజు, రాజు లు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహా



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర): మే 01 జిల్లాకేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మరియు కుమ్మెర ఆటో స్టాండ్ దగ్గర ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ హాజరై జెండాను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ ఈ సందర్భంగబాల నరసింహ మాట్లాడుతూ, మే 1, మేడే – ఇది కేవలం ఒక తేదీ కాదు, కార్మికుల రక్తంతో రాసిన చరిత్ర అని శ్రమ గౌరవం కోసం నిలిచిన స్ఫూర్తి రోజు అని, 19వ శతాబ్దంలో చికాగో వీధుల్లో ప్రారంభమైన ఈ పోరాటం, ఫ్యాక్టరీ గోడల మధ్య నలిగిన కార్మిక గుండెల చప్పుడుగా ప్రపంచవ్యాప్తంగా గుండెల్లో చోటు సంపాదించింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకునే మేడే కార్మికుల త్యాగాలను, ఐక్యతను, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటాన్ని స్మరించే సందర్భం అని ఆయన అన్నారు. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కార్మికుల జీవితాలను మార్చివేసింది. కానీ, ఈ మార్పు దుర్భరమైన పరిస్థితులను తెచ్చిపెట్టింది. 1) దీర్ఘ పని గంటలు: కార్మికులు రోజుకు 12 నుండి 16 గంటలు పనిచేసేవారు. 2)తక్కువ వేతనం: కష్టానికి తగిన వేతనం లేక, జీవనం కష్టతరమైంది. 3)ప్రమాదకర పని పరిస్థితులు: ఫ్యాక్టరీల్లో సురక్షిత వాతావరణం లేదు. 4)బాల కార్మికుల దోపిడీ: పిల్లలు కూడా తీవ్ర శ్రమకు గురయ్యేవారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఏర్పడ్డాయి. సంఘాల ఆధ్వర్యంలో "8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవనం'' అనే నినాదంతో ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఈ పోరాటం మేడే ఆవిర్భావానికి పునాది వేసింది అని ఆయన పేర్కొన్నారు.మేడే కేవలం సెలవు దినం కాదు, కార్మికుల శ్రమ గౌరవాన్ని, ఐక్యతను, సామాజిక న్యాయాన్ని గుర్తుచేసే రోజు అని, హేమార్కెట్ స్క్వేర్లో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారత వీధుల్లో నినదించే కార్మిక గొంతుల వరకూ, మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలిస్తోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆనంద్ జి వార్ల వెంకటయ్య , జిల్లా సమితి సభ్యు లు మర్యాద వెంకటయ్య , బిజ్జ శ్రీనివాస్ , బండి లక్ష్మీపతి , చిన్నపాగా శ్రీను,గోపి చారి, కోట్ర శేకర్ , కొత్త రామస్వామి, వెంకటస్వామి,వెంకటేష్, శివకృష్ణ, బాల పేరు, లక్ష్మయ్య, సర్దార్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పన్ను రాయితీ సద్వినియోగం చేసుకోండి



చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ కల్పించినట్లు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 7వ తేదీ వరకు పొడిగించిన పన్ను రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ గడువును ఈనెల 3వ తేదీ వరకు పొడిగించిందని, ప్లాట్ల యజమానులు ప్రభుత్వం పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కార్మికులు లేని అభివృద్ధి శూన్యం....

### దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ .



కుత్బుల్లాపూర్, మే 1(విజన్ ఆంధ్ర): "మేడే" దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని ఆల్కలీ మెటల్స్ యూనిట్-2 నందు బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, బిఆర్ఎస్ కార్మిక విభాగం సలహాదారులు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశాభివృద్ధికి కార్మికులే పట్టుకొమ్మలని, కార్మికులు లేని అభివృద్ధి శూన్యమని అన్నారు. అనంతరం కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిక్, ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, కార్మికులు వేణు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం విక్రయిస్తే లబ్ధిదారులకు రేషన్ కార్డు రద్దు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

మంచిర్యాల ప్రతినిధి మే 01,(విజన్ ఆంధ్ర): అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ బియ్యం విక్రయించిన లబ్ధిదారుల రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన 11 మంది రేషన్ కార్డుదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందిన సన్నబియ్యంను విక్రయించిన సమాచారం మేరకు సంబంధిత లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. 11 మంది రేషన్ కార్డుదారులు అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు బియ్యం విక్రయించిన సమాచారంతో మహేష్ నివాసంలో తనిఖీలు చేయగా సన్నబియ్యం విలువలు లభించాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సంబంధిత రేషన్ కార్డుదారుల కార్డులను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదల కోసం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం విక్రయించినట్లయితే సంబంధిత కార్డులు రద్దు చేయడంతో పాటు కార్డుదారులు, బియ్యం కొనుగోలు చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.